# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 243 | శనివారం 30 -08 -2025 | పేజీలు : 12 | వెల-3






ప్రైవేటీకరణ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

ప్రైవేటీకరణ ఆగింది.. కాబట్టే ఆర్థిక సాయం

కేంద్రం రూ.14 వేల కోట్ల సాయం చేస్తోంది

మరి ఇంకెందుకు కార్మిక సంఘాల ఆందోళన?

వైసీపీ హయాంలో ఈ సంఘాలు ఏం చేశాయి?

ఢిల్లీని ఆనాడు జగన్ ఒక్కసారైనా ప్రశ్నించారా?

కేసుల భయంవల్లే కేంద్రాన్ని ఆయన అడగలేదు

నాకు అలాంటి భయాలేవీ లేవు

ఈ విషయాలు బలంగా జనంలోకి తీసుకెళ్లండి

జనసేన భేటీలో డిప్యూటీ సీఎం పవన్ నిర్దేశం

# ఉక్కుపై విషం

2లో

విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆగింది కాబట్టే ఆర్థిక సాయం చేయడానికి కేంద్రం ముందుకు వచ్చిందనే విషయాన్ని ప్రజలకు గట్టిగా వివరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ నాయకులకు సూచించారు. విశాఖలో జరుగుతున్న పార్టీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "స్టీల్‌ప్లాంటు ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని , దానికి సొంత గనులు కేటాయించాలని, వీలైతే పైప్‌లైన్ వేయాలని ఢిల్లీలో అమిత్‌షాను కోరితే పరిశీలిస్తామని నాడు హామీ ఇచ్చారు. ఆ వెంటనే ప్రైవేటీకరణ ఆగిపోయింది." అని ఆయన వివరించారు. ఇప్పుడు ప్లాంటును ప్రైవేటీకరణ చేస్తున్నారని గొడవలు చేస్తున్న కార్మిక సంఘాలు వైసీపీ హయాంలో ఎందుకు ఆందోళన చేయలేదని ఆయన ప్రశ్నించారు. కార్మిక సంఘాల చిత్తశుద్ధిపై కూడా అనుమానాలు ఉన్నాయన్నారు. సీఎంగా ఉండగా జగన్ పలు సంఘాల నాయకులతో సమావేశమై, ప్లాంటు ప్రైవేటీకరణకు సహకరిస్తే కొందరికి ప్లాట్లు ఇస్తామని ఆశ పెట్టగా, దానికి వారు తలలు ఊపారనే



## నంబర్‌వన్‌గా విశాఖ

టెక్నాలజీ హబ్‌గా నగరం

పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తాం

ఇక్కడకు వస్తే కొత్త ఉత్సాహం వస్తుంది

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

మహిళలకు సురక్షిత నగరంగా గుర్తింపు పొందడం ఏపీకి గర్వకారణం

బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

2లో

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి



2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి

రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారతాయని వెల్లడి

విశాఖకు గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయన్న మంత్రి

2లో

## రెవెన్యూ మార్క్ న్యాయం

మండల రెవెన్యూ అధికారులు తన భూమిని వెబ్‌ల్యాండ్ రికార్డుల్లోకి ఎక్కించడం లేదని, తీవ్ర అన్యాయం చేస్తున్నారంటూ మనస్తాపానికి గురైన రైతు ఆరేళ్ల కిందట ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసుపై నాటి జగన్ ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించి ఇద్దరు మండల తహశీల్దార్లపై సమగ్ర విచారణ జరిపించింది. ఏళ్ల తరబడి సా..గిన ఈ విచారణ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు అధికారులకు విముక్తి లభించింది. రైతు ఆత్మహత్యకు నాటి తహసీల్దార్ సోమ్లానాయక్ కారణం కాదని రెవెన్యూ శాఖ తీర్పు ఇచ్చేసింది. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. మరి ఆ రైతు ఆత్మహత్యకు కారణమెవరో రెవెన్యూ శాఖ నిగ్గుతేల్చలేదు. రైతుకు న్యాయంగా, చట్టబద్ధంగా జరగాల్సిన పని ఎందుకు జరగలేదు.. అందుకు బాధ్యులైన అధికారులెవరో తేల్చనేలేదు.



తహసీల్దార్ సోమ్లానాయక్ సేఫ్ 2లో

రైతు ఆత్మహత్యకు ఆయన కారణం కాదట

చర్యలొద్దని స్పెషల్ సీఎస్ సిఫారసు

## మోదీకి జపాన్‌లో ప్రత్యేక కానుక..



జపాన్ పర్యటనలో ప్రధాని మోదీకి ప్రత్యేక కానుక

'దరుమా' బొమ్మను బహూకరించిన ఆలయ ప్రధాన పూజారి

పట్టుదలకు, అదృష్టానికి చిహ్నంగా భావించే బొమ్మ

భారతీయ బౌద్ధ సన్యాసి బోధిధర్ముడికి ప్రతీక ఈ దరుమా

కాంచీపురానికి చెందిన బోధిధర్ముడి నుంచే ఈ సంప్రదాయం

2లో

## వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

2లో



ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

## విద్యావ్యవస్థపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



2లో

## జగన్ కోసమే మోదీ సీబీఐ గొంతు నొక్కారు: షర్మిల

వివేకా హత్య కేసుపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

మోదీకి జగన్ దత్తపుత్రుడంటూ తీవ్ర విమర్శలు

అన్ని ఆధారాలున్నా దోషులకు శిక్ష పడటం లేదని ఆవేదన

2లో



తన చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి జగన్,

## విశాఖలో హైవేపై ఆర్టీసీ బస్సు దగ్ధం



షార్ట్‌సర్క్యూట్ కారణమన్న రవాణా మంత్రి

విశాఖ నగరంలోని జాతీయ రహదారిపై శుక్రవారం ఓ ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళుతున్న మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు శాంతిపురం జంక్షన్‌లో రెడ్‌సిగ్నల్

# ఉక్కుపై విషం

సమాచారం ఉందన్నారు. అలాంటి నాయకులే ఇప్పుడు కేంద్రం రూ.14 వేల కోట్లు సాయం చేసినా ఇంకా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు.

**వీఆర్‌ఎస్ తీసుకునే వారిని ఆపగలమా?** నష్టాల్లో ఉన్న సంస్థలు వీఆర్‌ఎస్ ఇవ్వడం సహజమని, ఇష్టం లేని ఉద్యోగులు దానిని తీసుకునివెళ్లిపోతారని, దానిని తప్పుబట్టడం తగదని పవన్ కల్యాణ్ అన్నారు. ఉండలేమని అనేవారిని తుపాకీ పెట్టి ఆపలేం కదా?...అని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంటు మళ్లీ ప్రైవేటుపరం అవుతుందంటూ చేస్తున్న ప్రచారాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించాలని, మౌనంగా ఉండడం తగదని హెచ్చరించారు. దీనిపై పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సూచనలు చేస్తుందన్నారు. గతం(2018)లో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ)ను ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించినప్పుడు బీజేపీతో జనసేనకు పొత్తు లేదని, అయినా ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడానని ఆయన గుర్తుచేశారు. లాభాలు సాధించే సంస్థను అమ్మడం తగదని తాను విజ్ఞప్తి చేయగా, వెంటనే ప్రైవేటీకరణను ఆపేశారన్నారు. జాతీయ నాయకత్వం చాలా లాజికల్‌గా ఉంటుందని, వారు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పినప్పుడే అర్థం చేసుకుని సహకారం అందిస్తారని, లేదంటే వెళ్లిన పని పూర్త కాదన్నారు. నాటి సీఎం జగన్ ఢిల్లీకి వెళ్లినప్పుడు ఒక్కసారైనా స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని అడిగారా? అని ప్రశ్నించారు. వారికి కేసుల భయం ఉంది కాబట్టే కేంద్రాన్ని ప్రశ్నించలేకపోయారని, తనకు ఎటువంటి కేసుల భయమూ లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

**సినిమా నా బలం** సినిమాలే తన బలమని, రాజకీయాల్లో నిలదొక్కుకొని నాయకుడిగా రాణించడానికి 50 శాతం సినిమా నేపథ్యమే కారణమని పవన్ కల్యాణ్ అన్నారు. "కార్యకర్తలు కింద బలంగా ఉంటే, నాయకుడు శిఖరంపై ఒక్కడే ఉంటాడని పిరమిడ్ సిద్ధాంతం చెబుతుంది. కానీ నేను వ ృత్తాకార సిద్ధాంతాన్ని విశ్వసిస్తాను. వ ృత్తం ఎక్కడ మొదలైందో తిరిగి అక్కడికే వస్తుంది. నేను కూడా కార్యకర్తలను ఆ విధంగానే మళ్లీ మళ్లీ కలుస్తుంటాను." అని తెలిపారు. అనేక పరీక్షలు ఎదుర్కొన్నానని, అవమానాలు భరించానని పవన్ అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా రెండేళ్లు అన్నీ గమనించి నిర్ధారించుకున్నాకే తన వెంట నడిచారని చమత్కరించారు. అలాగే కొణతాల రామక ృష? కూడా 'మీ పోరాట స్ఫూర్తి నచ్చింది' అంటూ వచ్చి పార్టీలో చేరారన్నారు. వార్డు స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వంద మందినైనా కదిలించి, వెంట నడిపించుకునే శక్తి కలిగిన వారే నాయకులుగా ఎదుగుతారన్నారు. "డాక్టర్ నలనాగుల మనోజ్ ఉద్ధానం కిడ్నీ సమస్యపై అధ్యయనం చేస్తూ నా వద్దకు వచ్చారు. ముందుకు వెళ్లమంటూ నేనిచ్చిన ప్రోత్సాహంతో ఆ సమస్యకు ఆయన పరిష్కారం కనుగొన్నారు. పుస్తకం కూడా రాశారు. పాలసీ రూపొందించారు. ఇలాంటి వారెందరో జనసేన కోసం పనిచేస్తున్నారు. ఇదే జనసేన బలం." అని తెలిపారు. జనసైనికులు తనకు కష్టాల్లో అండగా నిలిచారని పవన్ కల్యాణ్ తెలిపారు.

**ప్రతి నెలలో పది రోజులు పార్టీకే**
**అసెంబ్లీ సమావేశాలు కాగానే క్యాడర్‌తో భేటీ**

**జనసేన అధినేత పవన్ కల్యాణ్** త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాలు ముగియగానే క్యాడర్‌తో విడతలవారీగా సమావేశాలు నిర్వహిస్తానని, ప్రతి నెలలో పదిరోజులు పార్టీకే కేటాయిస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఆయన రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల నుంచి హాజరైన జనసైనికులు, వీర మహిళలు, వివిధ వ ృత్తి వర్గాలకు చెందిన వారితో శుక్రవారం సమావేశమై పార్టీ సిద్ధాంతాలను వివరించారు. జనసేన కులం, కుటుంబ పార్టీ కాదని, బలమైన ఆశయాలు కలిగిన ప్రాంతీయ పార్టీ అని, ఇక ముందు కూడా అలాగే కొనసాగుతుందన్నారు. అక్రమ మైనింగ్, ప్రక ృతి విధ్వంసం వైసీపీ విధానమైతే పది మందికి ఉపయోగపడే పనులు చేయడం జనసేన ఆశయమన్నారు. నాదెండ్ల మనోహర్ పార్టీని ముందుకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన సేవలు వెలకట్టలేనివన్నారు. కూటమ ప్రభుత్వం రాగానే పార్టీని వదిలేశానని కొందరు ప్రచారం చేస్తున్నారని, పాలనపై పట్టు కోసం అనేక విషయాలు నేర్చుకోవడానికి 8-10 నెలల సమయం పట్టిందన్నారు. తప్పనిసరి స్థితిలోనే సినిమాలు చేస్తున్నానని, పార్టీ ఆర్థిక అవసరాలకు తప్పడం లేదన్నారు. సమాజం, ప్రజలు అంటే పిచ్చి కాబట్టే పదేళ్లుగా పార్టీని నడుపుతున్నానన్నారు. సోషల్ మీడియాలో ఎక్కడో ఉన్నోడు మనల్ని తిడతాడని, వాడు ఏ ఖండంలో ఉన్నా పట్టి లాక్కు రావాలని, లేదంటే నలిపేస్తారని వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బ ృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమ ృద్ధి%--%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివ ృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివ ృద్ధి** 'ఒకే రాజధాని, అభివ ృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళు ్తన్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివ ృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట** పరిపాలనలో క ృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను




వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**స్కూళ్లు, కాలేజీల్లో ఫేషియల్ రికగ్నిషన్ హాజరుకు సీఎం ఆదేశం**
**విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి కొత్త విధానం వర్తింపు**
**విద్యాసంస్థల నిర్మాణ పనులన్నీ ఒకే ఏజెన్సీకి అప్పగింత**
**బాలికల పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కొత్త విధానం ద్వారా హాజరు శాతం మెరుగుపడటంతో పాటు, వ ృత్తి విద్యా సంస్థల్లోని లోపాలను సరిదిద్దవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో (ఐసీసీసీ) విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక నిర?యాలు తీసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్నిచోట్లా మౌలిక వసతులను మెరుగుపరిచి, మెరుగైన బోధనా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు తరగతి గదులు, వంటశాలలు, టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణ పనులను వేర్వేరు ఏజెన్సీలకు అప్పగించడం సరైన పద్ధతి కాదని సీఎం అన్నారు. నాణ్యత, పర్యవేక్షణ, నిధుల వినియోగంలో పారదర్శకత కోసం ఈ నిర్మాణ పనులన్నింటినీ ఒకే విభాగానికి అప్పగించాలని ఆదేశించారు. ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న ఎడ్యుకేషన్ అండ్ వెల్‌ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కే (ఈడబ్ల్యూఐడీసీ) ఈ బాధ్యతలు అప్పగించాలని ఆయన తేల్చిచెప్పారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను గ్రీన్ ఛానెల్ ద్వారా తక్షణమే క్లియర్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని హెచ్చరించారు. అదేవిధంగా, 'అమ్మ ఆదర్శ పాఠశాలల' కింద చేపట్టిన పారిశుద్ధ్య పనుల బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, వంట కోసం సోలార్ ప్యానెళ్లతో కూడిన కంటైనర్ కిచెన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించిన సీఎం, అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను (పీఈటీలు) నియమించుకోవాలని తెలిపారు. సంక్షేమ గురుకులాల్లోని బాలికలకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించడంపైనా సమావేశంలో చర్చించారు. విద్యా రంగంపై చేసే ఖర్చును పెట్టుబడిగా భావించాలని సీఎం అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులే చదువుతున్నందున, గత 10 ఏళ్లలో చదివిన వారి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

## విశాఖలో హైవేపై ఆర్టీసీ బస్సు దగ్ధం

పడడంతో ఆగింది. ఆ సమయంలో ఇంజన్ నుంచి మంటలు వస్తున్నట్టు గమనించిన ఆటోడ్రైవర్ ఒకరు.. బస్సు డ్రైవర్ రమేశ్‌ను అప్రమత్తం చే శారు. ఆయన వెంటనే బస్సు ఆపి ప్రయాణికులందరినీ కిందకు దింపేశారు. క్షణాల్లో బస్సు పూర్తిగా దగ్ధమైపోయింది. ఆర్టీసీ బస్సు పైనే హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండడం, సమీపంలోనే పెట్రోల్‌బంకు ఉండడంతో ఆమార్గంలో ప్రయాణించేవారంతా తీవ్ర ఆందోళన చెందారు. సమాచారం తెలియగానే నగరంలోనే ఉన్న రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించా రు. మంత్రి మాట్లాడుతూ.. బస్సు కండిషన్ బాగుందని, అయితే, బస్సు ఇంజన్ లో షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి దగ్ధమైందని చెప్పారు. మంటలను ముందుగా గుర్తించి డ్రైవర్‌ను అప్రమత్తం చేసిన ఆటోడ్రైవర్‌ను గుర్తించి రివార్డు అందజేస్తామని మంత్రి తెలిపారు. బస్సు డ్రైవర్ ఎం.రమేష్, కండక్టర్ జీపీ సాయిబాబాకు ప్రశంసాపత్రం అందజేసినట్టు మంత్రి తెలిపారు.

**ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌కు సీఎం ప్రశంస**

అగ్ని ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సులోనుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటపడేలా అప్రమత్తంగా వ్యవహరించిన కూర్మన్నపాలెం-విజయనగరం మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు డ్రైవర్ ఎం.రమేష్, కండక్టర్ జీపీ సాయిబాబాను సీఎం చంద్రబాబు అభినందించారు. క్లిష్టసమయాల్లో ప్రయాణికుల భద్రతకు ప్రాధా న్యం ఇవ్వాలనే స్ప ృహ కలిగి ఉండడం అభినందనీయమని కొనియాడారు.

# బార్ పాలసీ తుస్

**గడువు పొడిగించినా స్పందన శూన్యం..**
**దరఖాస్తులు రాని బార్లు 471**
**369 బార్లకే నేడు లాటరీ నిర్వహణ**
**దెబ్బతీసిన ఏఆర్‌ఈటీ, 4 దరఖాస్తుల రూలు**
**గీత కులాల బార్లకు 75 అప్లికేషన్లు**
**దరఖాస్తుల ద్వారా 20 కోట్ల ఆదాయం**
**మిగతా బార్లకు త్వరలో రీనోటిఫికేషన్**
**అన్ని బార్లకు లైసెన్సీలు వచ్చేదాకా నోటిఫికేషన్లు ఇస్తూనే ఉంటారు!**

ఎక్సైజ్ శాఖ కొత్తగా తీసుకొచ్చిన బార్ పాలసీ విఫలమైనట్లు తేలిపోయింది. లైసెన్సుల కోసం దరఖాస్తులు రాక.. గడువు మూడ్రోజులు పొడిగించినా పెద్దగా ఫలితం కనిపించలేదు. 840 బార్లకు నోటిఫికేషన్ జారీచేయగా శుక్రవారం రాత్రి 10 గంటల వరకు 369 బార్లకే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. వాటికి మాత్రమే శనివారం ఉదయం లాటరీ నిర్వహించి లైసెన్సీలను ఎంపిక చేస్తారు. మొత్తంగా చూస్తే 471 బార్లు మిగిలిపోయాయి. నిబంధనల ప్రకారం నాలుగు దరఖాస్తులు వస్తేనే లాటరీ తీయాలి. చాలా బార్లకు ఒకట్రెండు మాత్రమే వచ్చాయి. ఆ రుసుములను దరఖాస్తుదారులకు తిరిగి చెల్లిస్తారు. తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో బార్ పాలసీకి ఏ మాత్రం స్పందన కనిపించలేదు. రెండు జిల్లాల్లో కలిపి ఒక్క బార్‌కే నాలుగు దరఖాస్తులు అందాయి. అనూహ్యంగా తిరుపతిలో భారీగా దరఖాస్తులు అందాయి. చాలా జిల్లాల్లో నాలుగు దరఖాస్తులు రావడమే కష్టంగా మారితే.. తిరుపతిలో ఓ బార్‌కు 10 దరఖాస్తులు అందాయి. ఈ జిల్లాలో చాలా బా ర్లకు 7, 8 వచ్చాయి. ఎన్టీఆర్ జిల్లాలోనూ చాలా బా ర్లకు దరఖాస్తులు అందాయి. మరీ ఎక్కువగా రాకు న్నా పలుబార్లకు నాలుగేసిదరఖాస్తులు వచ్చాయి.

**అధికారులు డీలా..** బార్ పాలసీ విఫలం కావడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు డీలా పడిపోయారు. ఎన్ని నిబంధనలు పెట్టినా ఒక్క బార్ కూడా మిగలదని మొదట్లో అంచనా వేసుకున్నారు. చివరకు కనీసం 50శాతం బార్లకు కూడా లాటరీ తీసే పరిస్థితి రాకపోవడంతో షాకయ్యారు. మరోవైపు.. కల్లుగీత కులాలకు కేటాయించిన 84 బార్లకు 75 దరఖాస్తులు అందాయి. ఈ బార్లకు లైసెన్స్ ఫీజు 50 శాతం మాత్రమే. అందుకే స్పందన వచ్చింది. వాటికి కూడా శనివారమే లాటరీ తీయనున్నారు. కాగా.. ఇప్పటివరకూ వచ్చిన దరఖాస్తుల ద్వారా దాదాపు రూ.20 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. ఒక్కో దరఖాస్తు రుసుము రూ.5 లక్షలు. లాటరీ నిర్వహించని బార్లకు రుసుములు వెనక్కి ఇవ్వాలనే నిబంధనతో ఆదాయం తగ్గిపోయింది.



# నంబర్‌వన్‌గా విశాఖ

విశాఖ అంటేనే ప్రశాంతతకు మారుపేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కితాబునిచ్చారు. నగరవాసులంతా మంచిమనస్సు కలిగినవారన్నారు. ఒకవైపు సముద్రం...మరోవైపు కొండలు కలిగిన విశాఖ వస్తే తనకు కొత్త ఉత్సాహం వస్తుందన్నారు. భవిష్యత్తులో విశాఖను దేశంలోనే నంబర్‌వన్ నగరంగా అభివ ృద్ధి చేస్తానన్నారు. బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ గుర్తింపు పొందడం ఏపీకి గర్వకారణమన్నారు. నగరానికి బీచ్ పెద్ద అడ్వంటేజ్ అని, దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు వీలుగా బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దీనివల్ల పర్యాటకం అభివ ృద్ధి చెంది అందరికీ మంచి జరుగుతుందన్నారు. డబుల్ డెక్కర్ బస్సు బీచ్‌రోడ్డులో ఉన్న 14 సందర్శనీయ ప్రాంతాలను కలుపుతుంది కాబట్టి పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో విశాఖ టెక్నాలజీ హబ్‌గా తయారుకాబోతోందని, ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి ఎంతోమంది నగరానికి వలసవచ్చే పరిస్థితి ఉంటుందని చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖను రాజధాని చేస్తామని గత ప్రభుత్వం ప్రకటిస్తే...అవసరం లేదని ఆర్థిక రాజధానిగా అభివ ృద్ధి చేయాలంటూ నగరవాసులు తమ తీర్పును గత ఎన్నికల్లో ఇచ్చారని చంద్రబాబు అన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో చాలాచోట్ల టీడీపీ ఓటమి పాలైనాసరే విశాఖ నగరంలోని అన్ని స్థానాల్లోనూ పార్టీ అభ్యర్థులను గెలిపించారన్నారు. అది పార్టీపై, తనపై నగరవాసులకు ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. విశాఖను పర్యాటకంగా మరింత అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని సీఎం చంద్రబాబు వివరించారు.

# మోదీకి జపాన్‌లో ప్రత్యేక కానుక..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన జపాన్ పర్యటనలో భాగంగా తొలిరోజునే ఒక ప్రత్యేకమైన బహుమతిని అందుకున్నారు. జపాన్ సంస్క ృతిలో విశిష్ట స్థానమున్న 'దరుమా బొమ్మ'ను దరుమాజీ ఆలయ ప్రధాన పూజారి రెవ్ సైషీ హిరోసే ఆయనకు బహూకరించారు. చూడటానికి సాధారణ బొమ్మలా కనిపించినప్పటికీ, దీని వెనుక ఉన్న చరిత్ర, దీని మూలాలు భారతదేశంతో ముడిపడి ఉండటం విశేషం.

**ఏమిటీ దరుమా బొమ్మ ప్రత్యేకత?** జపాన్‌లో దరుమా బొమ్మను పట్టుదలకు, అద ృష్టానికి చిహ్నంగా భావిస్తారు. కాగితపు గుజ్జుతో తయారుచేసే ఈ బొమ్మను లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, వాటిని సాధించడానికి ఒక సంకేతంగా ఉపయోగిస్తారు. దీని కింది భాగం గుండ్రంగా ఉండటం వల్ల, కింద పడేసినా వెంటనే తిరిగి లేచి నిలబడుతుంది. "ఏడుసార్లు పడినా, ఎనిమిదోసారి లేచి నిలబడాలి" అనే జపాన్ సామెతకు ఇది ప్రతిరూపంగా నిలుస్తుంది. ఆ దేశ సంప్రదాయం ప్రకారం, ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు ఈ బొమ్మకు ఒక కన్ను దిద్దుతారు. ఆ లక్ష్యం లేదా కోరిక నెరవేరిన తర్వాత రెండో కన్ను వేసి తమ విజయాన్ని పూర్తిచేస్తారు.

**భారతదేశంతో విడదీయరాని బంధం** ఈ బొమ్మకు స్ఫూర్తి మన దేశానికి చెందిన బౌద్ధ సన్యాసి బోధిధర్ముడు. 5వ శతాబ్దానికి చెందిన బోధిధర్ముడు కాంచీపురంలో జన్మించారు. ఆయన జెన్ బౌద్ధమత స్థాపకుడిగా ప్రసిద్ధి చెందారు. జపాన్‌లో ఆయన్ను 'దరుమా దైషీ'గా ఎంతో గౌరవిస్తారు. చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లో ఒక గుహలో ఆయన చేతులు, కాళ్లు ముడుచుకుని ఏకధాటిగా తొమ్మిదేళ్లపాటు ధ్యానం చేశారని చెబుతారు. ఆయన ధ్యాన భంగిమకు ప్రతీకగానే ఈ బొమ్మకు కాళ్లు, చేతులు లేకుండా గుండ్రంగా రూపొందించారు. సంస్క ృతంలోని 'ధర్మ' అనే పదం నుంచే 'దరుమా' అనే పేరు వచ్చిందని కూడా చెబుతారు. ఒక భారతీయ సన్యాసి స్ఫూర్తితో జపాన్‌లో ఒక సాంస్క ృతిక చిహ్నం రూపుదిద్దుకోవడం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# రెవెన్యూ మార్క్ న్యాయం

ఉమ్మడి ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలానికి చెందిన రైతు నడిపినేని రత్తయ్య తన భూమిని మ్యుటేషన్ చేయాలని.. వెబ్‌ల్యాండ్‌లో వివరాలు తాజాపరచాలని 2019 జూలైకి ముందు అనేక దఫాలు తహశీల్దార్ ఆఫీసు చుట్టూ తిరిగాడు. ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా అధికారులు వెబ్‌ల్యాండ్‌లో వివరాలను తాజాపరచలేదు. దీంతో తీవ్రంగా మనస్తాపం చెందిన రత్తయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై 2019 జూలై 17న అప్పటి ప్రకాశం కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. నాటి తహసీల్దార్.. అంతకు ముందు పనిచేసిన తహసీల్దార్లు సరైన న్యాయం చేయలేదని రైతు ఆరోపణలు చేసినట్లు మీడియాలో వార్తలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అయితే రైతు ఆత్మహత్య కారణాలకు, తమకు ఎలాంటి సంబంధం లేదని నాటి రెవెన్యూ అధికారులు కె. రాఘవయ్య, (రిటైర్డ్), సోమ్లానాయక్(తహసీల్దార్) భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కు నివేదించారు. వీటి ఆధారంగా అప్పటి మార్కాపురం ఆర్డీవోతో విచారణ చేయించారు. సోమ్లానాయక్‌పై వచ్చిన ఆరోపణలు నిరూపితం కాలేదని ఆర్డీవో 2022 నవంబరు 25న ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. ఇది జరిగిన 32 నెలల తర్వాత రెవెన్యూ శాఖ ఈ కేసును తెరపైకి తెచ్చింది. రైతు రత్తయ్య ఆత్మహత్య నేపథ్యంలో తహసీల్దార్ సోమ్లానాయక్‌పై వచ్చిన ఆరోపణలు రుజువు కానందున ఆయన వినతి మేరకు తదుపరి చర్యలను నిలిపివేస్తున్నట్లు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మరి ఆ రైతు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమెవరనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న.!

# వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

వైద్యులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, సీసీ కెమెరాల ద్వారా వైద్య సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీహెచ్ఎస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులతో ఆమె శు క్రవారం సమీక్షించారు. ప్రభుత్వాసుపత్రులలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు జరిగేలా చూడాలన్నారు. మెడికల్ కాలేజీ టెక్నీషియన్లు, టెక్నికల్ పోస్టులను త్వరితగతిన భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన 108 వాహనాలను ఆక్షన్‌వేసి, కొత్త వాహనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మెడికల్ కాలేజీ విద్యార్థులకు వసతి, విద్యా బోధన పట్ల సంత ృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మెడికల్ విద్యా ర్థులు వసతికి ఎటువంటి ఇబ్బందులు లేవని, అయితే సెప్టెంబరు 5వ తేదీ నాటికి మూడో బ్యాచ్ 150 మంది విద్యార్థులు వస్తారని వారికి వేరే చోట అన్ని సౌకర్యాలు ఉన్న వసతి గ ృహ భవనాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ లోపుగా మాతాశిశు భవనం రెండో ఫ్లోర్లో తాత్కాలికంగా వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇదే హాస్పటల్‌లో ప్రస్తుతం ఉన్న డీసీహెచ్ఎస్ కార్యాలయాన్ని వేరేచోట భవనానికి షిఫ్టు చేసి, ఖాళీ చేసిన భవనాన్ని హాస్పిటల్‌కి అప్పజెప్పాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పీజే అమ ృతం, డీసీహెచ్ఎస్ డాక్టర్ బి.పాల్‌సతీష్, ఏలూరు ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాస్కర్, 108 మేనేజరు డి. రాజు, ఏపీఎంఎస్ ఐడీసీ ఇంజనీరు యూఎస్‌వై రాజబాబు, అధికారులు పాల్గొన్నారు.

# జగన్ కోసమే మోదీ సీబీఐ గొంతు నొక్కారు: షర్మిల

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని, అందుకే జగన్‌ను, ఆయన సోదరుడు అవినాశ్ రెడ్డిని కాపాడటం కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు దర్యాప్తును ప్రస్తావిస్తూ, ఈ కేసులో మళ్లీ విచారణ ఎందుకు చేపట్టరని ప్రభుత్వాన్ని షర్మిల సూటిగా ప్రశ్నించారు. "వై నాట్?" అంటూ నిలదీశారు. ఇన్నేళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని, ఆమెకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పనితీరుపై షర్మిల తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. "సీబీఐ అనేది మోదీ చేతిలో ఒక కీలుబొమ్మగా మారిపోయింది. నిజంగా సీబీఐ చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఈపాటికే దోషులకు శిక్ష పడేది" అని అన్నారు. హత్య జరిగినప్పుడు సంఘటనా స్థలంలో అవినాశ్ రెడ్డి ఉన్నారని చెప్పడానికి గూగుల్ మ్యాప్ లొకేషన్లతో సహా బలమైన ఆధారాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇన్ని సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, అవినాశ్ రెడ్డిని కాపాడటానికే దర్యాప్తును నీరుగారుస్తున్నారని ఆమె ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని సునీత చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందని షర్మిల పేర్కొన్నారు.

# నంద్యాల తహసిల్దార్ కార్యాలయంలో గాడి తప్పిన పరిపాలన.





**కార్యాలయంలో పట్టపగలే కునుకుతిస్తున్న మహిళా ఉద్యోగి. ముక్కున వేలు వేసుకుంటున్న ప్రజలు.**

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో అధికారి పరిపాలన లోపంతో పరిపాలన గాడి తప్పిందని పలువురు విమర్శించు కుంటున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగి తన హ్యాండ్ బ్యాగ్ ముఖానికి అడ్డుపెట్టుకొని పట్టపగులే కునుకు తీస్తుండడంతో కార్యాలయానికి వచ్చిపోయే ప్రజలు నవ్వి ముక్కున వేలు వేలు వేసుకుంటున్నారు. మహిళా ఉద్యోగి సీటు ఒకచోట కునుకు మరొకచోట తీయడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో పరిపాలన అధికారి అసమర్థతోనే ఉద్యోగులు ఇష్టానుసారముగా డ్యూటీలు నిర్వహిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు ఏ సీట్లో ఎవరున్నారో, ఎవరు ఎక్కడ ఉన్నారో, మిలియన్ల, కోట్ల ప్రశ్నకు అంతుచిక్కడం లేదని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగుల సీటు ఒకచోట , ఉద్యోగులు మరోకచోట ఉండడంతో రైతులు, ప్రజలు, విద్యార్థులు నానా అవస్థలు గురవుతున్నారని పలువురు విమర్శించుకుంటున్నారు. నంద్యాల జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ఉన్నప్పటికీ రెవిన్యూ శాఖలో ఏ మాత్రం ఉద్యోగులో మార్పు రాలేదని, ఉద్యోగులు జంకె ప్రసక్తి లేదని, వారి ఇష్టానుసారముగా డ్యూటీలు నిర్వహిస్తున్నారని, ఉద్యోగులు ఎప్పుడు వస్తున్నారో , ఎప్పుడు పోతున్నారో అనే విషయం పరిపాలన అధికారికే అంతుచిక్కడం లేదని పలువురు విమర్శించుకుంటున్నారు.

రెవెన్యూ శాఖలో సిబ్బంది ఎటువంటి తప్పులు చేసిన పై అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మనవాడే కదా సర్దుకు పోదాం అంటూ చూసి చూడనట్లు, విని విననట్లు సిబ్బందిపై వచ్చిన వార్తలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని, అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. మొన్నటికి మన్న ఆర్డీవో కార్యాలయంలో అటెండర్ మక్బుల్ రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయం పత్రికలో ప్రచురించిన ఇప్పటికీ అధికారులో ఎటువంటి స్పందన, చలనం లేదని, అటెండర్ మక్బుల్ పై పత్రికలో వచ్చిన విషయముపై అధికారులకు వివరణ అడగగా అధికారులు తమకు ఏమి తెలియనట్టు వ్యవహరిస్తూ మన వాడే కదా అని సర్దుకు పోతున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో పట్టపగలే కునుకుతిస్తున్న మహిళ ఉద్యోగిపై ఏ మేరకు అధికారులు చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం ?




## జిఎన్ఆర్ హాస్పిటల్‌లో కొలువుదీరిన గణనాథుడు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలోని హాస్పిటల్ ఆవరణలో గణేష్ చతుర్థి సందరరేగా వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా హాస్పిటల్‌లో వినాయకుడిని ప్రతిష్టించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ విగ్రహం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు, ఆసుపత్రి సిబ్బందికి ఆనందాన్ని, ఆధ్యాత్మిక భావాన్ని కలిగిస్తుంది. వినాయకుడి ప్రతిష్టతో ఆసుపత్రిలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ పూజా కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్ నాగేశ్వరయ్య, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీదేవి, ఇన్చార్జి కుమార్, ఖలీల్, డాక్టర్ నరేంద్ర , పాటు ఇతర వైద్యులు, సిబ్బంది, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ, విఘ్ననాయకుడి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, ముఖ్యంగా రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## అనారోగ్య బాధితులకు బుడ్డా ఆసరా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 29 :** అనారోగ్య బాధితులకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆసరాగా నిలుస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులను మంజూరు చేస్తున్నారు. బాధితుల పట్ల ఎమ్మెల్యే బుడ్డా మానవత్వాన్ని కనపరుస్తూ వారికి ఇతోదికంగా సహాయపడుతున్నారు. బండి ఆత్మకూరులో భజంత్రీ నాగేశ్వరరావు ఏడాది క్రితం పక్షవాతానికి గురయ్యారు అంతకుముందే నాగేశ్వరావు భార్య అనారోగ్య కారణాలతో మృతి చెందింది. దీనితో నాగేశ్వరరావు ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 46 వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ మేరకు చెక్కును బుడ్డా స్వగ్రామైన వేల్పనూరులో బాధితుడు నాగేశ్వరావు కు అందజేశారు. ఈ విషయంపై బాధితుడు బుడ్డాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో కొలువుతీరిన ఘననాథుడు.

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన తాసిల్దార్ శ్రీనివాసులు.**



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గణనాథుడు కొలువు తీరాడు. గణనాథునికి నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు తన సిబ్బందితో గణనాథునికి ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహానికి ఎమ్మార్వో పూజలు చేసి హారతులు ఇచ్చారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగేలా చూడాలని గణనాథునికి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు మాధవి, ప్రసాద్, టౌన్ సర్వే శివ, ల్యాండ్ సర్వేడిటీ నాగరాజు, ఎలక్షన్ డిటీ శేఖర్, ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మనదే - నంద్యాల జిల్లా లోనే శ్రీశైలం ఉంటుంది.

**రాష్ట్ర న్యాయశాఖ, మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల.** రాయలసీమ అందులోని శ్రీశైలం మనదే, నంద్యాల జిల్లాలోనే శ్రీశైలం ఉంటుంది అపోహలు నమ్మవద్దు అంటూ రాష్ట్ర న్యాయశాఖ, మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎం డి ఫరూక్ స్పష్టం చేశారు.శుక్రవారం నంద్యాల మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త యం. వి. రమణారెడ్డితో పాటు నంద్యాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తూము విశ్వనాథ్ రెడ్డి, విహెచ్ పి జిల్లా ప్రచారం కార్యదర్శి లెజెండ్ శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాది బాలస్వామి, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గోవిందనాయుడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు, సామాజిక కార్యకర్తలు నవీన్ కుమార్, సురేష్ , చైతన్య తదితరులు పాల్గొని, నవ నందుల నిలయమైన నంద్యాల జిల్లాలోనే శ్రీశైలం ఉండేలా చూడండని, రాష్ట్ర న్యాయశాఖ, మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ స్పందిస్తూ గత వైసీపీ పాలనలో కొత్త జిల్లాల ఏర్పాటు సక్రమంగా జరగలేదని, వాటిని సరిచేసి పరిపాలన సౌలభ్యం కోసం మరో ఆరు కొత్త జిల్లాల ఏర్పాటుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని, కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రజాభిప్రాయం తీసుకోవాలని త్రి సభ్య మంత్రి వర్గ ఉప సంఘంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసి అవసరమైన నివేదిక ప్రభుత్వం కు అందించాలని ఆదేశించారని అన్నారు.

**మంత్రి ఫరూక్ ఇచ్చిన వినతి పత్రం ఇలా.**

మహారాజశ్రీ రాష్ట్ర న్యాయశాఖ, మైనారటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కి. **విషయం :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయబోయే మార్కాపురం జిల్లాలో శ్రీశైలం కలపవద్దని, నంద్యాల జిల్లాలోనే శ్రీశైలం కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి మీరూ తీసుకెళ్లాలని కోరుతూ





**అయ్యా!** భూ మండలానికి నాభిలా ఉంటూ, అష్టా దశ శక్తి పీఠంలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ అమ్మవారు. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలలో ఒకటైన శ్రీ మల్లికార్జున స్వామి వార్లు ఒకే చోట కొలువై నిత్య పూజలు అందుకుంటూ, భూకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్య క్షేత్రంను ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలకు దూరం చేసే స్వార్థపరుల కుట్రలను, రాష్ట్ర ప్రభుత్వం నమ్మవద్దని,

శ్రీశైల పుణ్యక్షేత్రం ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజల ఆస్తి, సెంటిమెంట్ కూడాని అన్నారు.

ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ప్రకాశం జిల్లా, మార్కాపురంను కొత్తగా జిల్లా ఏర్పాటు చేసి ఆ మార్కాపురం జిల్లాలో నంద్యాల జిల్లా పరిధిలోని శ్రీశైల పుణ్య క్షేత్రంను కలపాలని ఇప్పటికే మార్కాపురం ప్రాంతంలో డిమాండ్ తో కూడిన ఉద్యమం జరుగుతోందని, కర్నూలు, నంద్యాల జిల్లా ప్రజలు కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా వారసత్వ సంపద, ప్రజల ఆస్తి, సెంటిమెంట్ తో కూడుకున్న శ్రీశైల పుణ్య క్షేత్రంను కాపాడుకోవాల్చిన బాధ్యతతో సేవ్ శ్రీశైలం ప్రచారంలో మీకు విన్నపం చేస్తున్నాం అని తెలిపారు.ఉమ్మడి మద్రాసు రాష్ట్ర నుంచి తెలుగు ప్రజలు విడిపోయే ముందు తమిళులు తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని తమిళనాడు రాష్ట్రం లోనే ఉండాలనీ, అవసరమైతే వేలూరు జిల్లాను తీసుకోండని చెప్పినా వేలూరు జిల్లా ద్వారా అభివృద్ధి పోయినా తిరుమల తిరుపతి దేవాలయం తెలుగు ప్రజల ఆస్తి, హక్కు, సెంటిమెంట్ అని కాపాడుకోవడంతో ప్రపంచ హిందువుల ఆరాధ్య దైవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి పూజలు అందుకుంటూ భక్తుల కోర్కెలు తీరుస్తున్నారు.రాయలసీమ నుంచి బళ్లారి జిల్లా కరా?టక రాష్ట్రం లోకి వెళ్ళిపోతే తుంగభద్ర డ్యామ్ నీరు సకాలంలో రాక కరువుతో అల్లాడుతాం అని తెలిసినా బాధను, కష్టాన్ని, నష్టాన్ని దిగమింగుతూ కూడా కరా?టక రాష్ట్రంలోకి శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయాన్ని వెళ్లకుండా ఆనాటి కర్నూలు జిల్లా ప్రజలు మంత్రాలయంను కాపాడుకున్న చరిత్ర ఉందని అన్నారు. తిరుపతి, మంత్రాలయంలను కాపాడుకున్న స్ఫూర్తితోనే మళ్ళీ శ్రీశైలంను మననుంచి దూరం కాకుండా ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలు ఐక్యతతో సేవ్ శ్రీశైలం అంటూ ముందుకు సాగుతూ మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వంకు మా విన్నపం చేయాలని కోరారు.

## కూటమి హయాంలోనే పేదల సంక్షేమం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 29 :** కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బుడ్డా స్వగృహమైన వేల్పనూరు గ్రామంలో శుక్రవారం నాడు బాధితులకు పంపిణీ చేశారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ప్రజలు దీన్ని దృష్టిలో పెట్టుకొని వైసీపీ పాలనకు చరమగీతం పాడారని అన్నారు. రాబోవు రోజులలో కూడా ప్రజలు తెలుగుదేశం పార్టీ పరిపాలనను గుర్తించి ఆశీర్వదించాలని బుడ్డా విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా బండి ఆత్మకూరు మండలంలో పలువురు బాధితులకు బుడ్డా చెక్కులను పంపిణీ చేశారు. కడమలకాలువ గ్రామానికి చెందిన షేక్ రేష్మ కు 22, 600 రూపాయలు, అదే గ్రామానికి చెందిన రమీజాబీకి 42 వేల రూపాయలు, నారాయణపురం గ్రామానికి చెందిన కందుకూరి రామల క్షమ్మకు, బండి ఆత్మకూరు కు చెందిన భజంత్రీ నాగేశ్వరావుకు 46వేల రూపాయలు, ఇదే గ్రామానికి చెందిన చెన్నకేశవుల్లారెడ్డికి 51 వేల రూపాయలు, కాకునూరు గ్రామానికి చెందిన కాలింగిరి కిరణ్ కుమార్ కు 67,829 రూపాయలు, ఇదే గ్రామానికి చెందిన మద్దమ్మకు 23 వేల 920 రూపాయలు, బంక వెంకట లక్షమ్మకు 20వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితిలో అనారోగ్యం బారిన పడిన 33 మందికి 14 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. బాధితుల గురించి చెప్పిందే తడవుగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తక్షణం చర్యలు తీసుకొని సీఎం సహాయ నిధి కింద చెక్కులను మంజూరు చేస్తున్నారన్న విషయం పట్ల బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఎమ్మెల్యే బుడ్డాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వణికిస్తున్న విష జ్వరాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 29:** బండి ఆత్మకూరులో పలువురు పసిపిల్లలకు విష జ్వరాలు సోకి అల్లాడిపోతున్నారు. ఇంత పిల్లల తల్లిదండ్రులు వణికిపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఇబ్బందిగా కురుస్తున్న వర్షాలతో పాటు ప్రధాన వీధుల్లో మురికి నీళ్లు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతూ ఉండటంతో ప్రజలు పిల్లలు వ్యాధుల బారిన పడిపోతున్నారు. బండి ఆత్మకూర్ బస్టాండ్ లో నివాసం ఉంటున్న ఆకుల శివకృష? పిల్లలైన భవ్య శ్రీ (5), నిహాల్ (10)కు గత నాలుగు రోజులుగా విష జ్వరాలు సోకడంతో భయపడి పోయి న శివకృష? పిల్లలిద్దరినీ తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పిల్లలిద్దరూ కోరుకుంటున్నారని తండ్రి శివకృష? శుక్రవారం పల్లె వెలుగు విలేఖరికి తెలియజేశారు. గత ఏడాది నిహాల్ కు డెంగ్యూ వ్యాధి సోకడం వల్ల హుటా హుటిన తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించడం జరిగిందని అన్నారు. ఈ కారణంగానే పిల్లలకు జ్వరాలు రావడంతో ఆందోళనలు చెంది తిరుపతికి తీసుకుని వెళ్లి చికిత్స చేయించడం జరిగిందని అన్నారు. తమ ప్రాంతంలో సిమెంటు రోడ్లు అయితే వేశారు కానీ అందుకు అనుగుణంగా డ్రైనేజీని నిర్మించలేదని అన్నారు. అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అన్నారు. నెల రోజు క్రితం ఎంపీడీవో మా ప్రాంతానికి వచ్చి ఫోటోలు మాత్రం తీసుకొని వెళ్లారని ఇప్పటివరకు చర్యలేవని శివకృష? విచారం వ్యక్తం చేశారు. సంబంధిత వైద్యాధికారులు కూడా వ్యాధుల పట్ల స్పందించడం లేదని శివకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు.



## తుఫాన్ వాహనం బోల్తా పలువురికి గాయాలు





**పాణ్యం, ఆగస్టు 29, పల్లె వెలుగు :** పాణ్యం మండలం బలపనూరు గ్రామ సమీపంలో కర్నూల్ నుండి నంద్యాల వైపు వెళ్తున్న తుఫాను జీపు వెనకాలి టైరు ఊడి పడటంతో అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడ్డ ఘటనలో పలువురు కి రక్త గాయాలు అయ్యాయి.గాయపడ్డా వారిని అక్కడే ఉన్న గ్రామస్తులు,హైవే పెట్రోలింగ్ పోలీసులు వెంటనే వాహనంలో ఇరుక్కున్న వారిని బయటకు తీసి సమీపంలోని శాంతిరాం హాస్పిటల్‌కు తరలించారు.తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈసిఈ విభాగంలో విజన్ ఏఐ పిఎన్టి ల్యాబ్ వర్క్‌షాప్







నంద్యాల . ఆగస్ట్ 29 . (పల్లె వెలుగు ):ఐఐటిఎన్ఐఎఫ్‌తో కలిసి ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, "ఫ్రమ్ పిక్సెల్స్ టు పర్సెప్షన్: పైథాన్ ఫర్ విజన్ ఏఐ" అనే రెండు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన పిఎన్టి ల్యాబ్ ప్రారంభోత్సవం కూడా జరిగింది, ఇది ఆవిష్కరణ, పరిశోధన మరియు పరిశ్రమ సహకారం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.ఈ వర్క్‌షాప్‌ను ముఖ్య అతిథి, ఐఐటిఎన్ఐఎఫ్ మేనేజర్ డాక్టర్ కె. వి. సుబ్బారెడ్డి ప్రారంభించారు, ఆయన తన ముఖ్యోపన్యాసంలో ఆత్మనిరర్ భారత్ దార్శనికత కింద ఆచరణాత్మక ఆలోచనలలో పరిశోధనలను అమలు చేయడంలో ఇంజనీర్ల కీలక పాత్రపై మాట్లాడారు. నాణ్యత పెంపుతో ఉత్పత్తి అభివృద్ధి, సైబర్-భౌతిక వ్యవస్థలలో మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడం మరియు నావిగేషన్, పొజిషనింగ్ మరియు కంప్యూటర్ దృష్టిలో ఐఐటీ యొక్క మార్గదర్శక పనిని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుతం ఉన్న వివిధ సమస్యలను అన్వేషించడం మరియు వాటికి పరిష్కారాన్ని అందించడం గురించి కూడా ఆయన మాట్లాడారు. పార్కింగ్ స్లాట్ నావిగేషన్ వంటి సామాజిక సవాళ్లను పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు మరియు ఫెలోషిప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు మరియు స్టార్టప్ మద్దతు ద్వారా లభించే అవకాశాలను కూడా ఆయన హైలైట్ చేశారు. ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున, ఆధునిక ఇంజనీరింగ్‌లో అవగాహన మరియు దృష్టి యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు మరియు అధునాతన పరిశోధన కోసం ఐఐటీతో భవిష్యత్ సహకారాన్ని నొక్కి చెప్పారు. పిఎన్టి ల్యాబ్‌కు ఆమోదం పొందడంలో ఉన్న కఠినమైన ఎంపిక ప్రక్రియ మరియు నావిగేషన్ సాధనాలు మరియు సంబంధిత సాంకేతికతలలో భవిష్యత్తు అవకాశాల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం వివరించారు. అటువంటి అవకాశాలను పొందాలని మరియు పరిశ్రమ సంసిద్ధతకు అనుగుణంగా వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఆమోదం మరియు స్టార్ పిఎన్టి ల్యాబ్ గుర్తింపు పొందడంలో ఆమె నిరంతర కృషికి ల్యాబ్ డీన్ డాక్టర్ సౌమ్యను యాజమాన్యం అభినందించింది. ఇంటర్న్‌షిప్‌ల ప్రయోజనాలు, కోడింగ్ సవాళ్లు మరియు విద్యార్థుల భాగస్వామ్యం కోసం విధానాలను హైలైట్ చేస్తూ డాక్టర్ సౌమ్య కూడా సమావేశంలో ప్రసంగించారు.

వర్క్‌షాప్‌లో ఇంటెన్సివ్ టెక్నికల్ సెషన్‌లు, ప్రాక్టికల్ కోడింగ్ వ్యాయామాలు మరియు పైథాన్ ఆధారిత విజన్ ఎఐ అప్లికేషన్‌లకు గురికావడం ఉన్నాయి. అధ్యాపకులు మరియు విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో, ఈసిఈ విభాగం సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసింది, భవిష్యత్తులో క్యాంపస్‌లో పరిశోధన-ఆధారిత కార్యక్రమాలకు ఒక ప్రమాణాన్ని ఏర్పాటు చేసింది.






# శ్రీ రవీంద్ర భారతి పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు...



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో శ్రీ రవీంద్ర భారతి స్కూల్లో తెలుగు భాష దినోత్సవ వేడుకలుసందరరేగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందరరేగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చింతల వంశీకృష? మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి గారు తెలుగు భాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. తెలుగు భాష మాతృభాషా అని ఎవరు కూడా తెలుగు భాషను చిన్న చూపుగా చూడకూడదని మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, మాట్లాడుతూ గిడుగు రామమూర్తి గారు ఆధునిక తెలుగు భాషా నిర్మాతల్లో ముఖ్యుడు అని, మంచి వక్త, ఉపాధ్యాయుడు, విద్యావేత్త, తెలుగు భాష పితామహుడని తెలియజేశారు. మనము ఎన్నో భాషలు నేర్చుకోవచ్చుని కానీ తెలుగు భాషను మన మాతృభాషను మరువకూడదని తెలియజేశారు.తదనంతరం తెలుగు ఉపాధ్యాయుడిని విద్యార్థులు సన్మానించారు అలాగే జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంను కూడా పాఠశాల లో నిర్వహించారు వ్యాయమా ఉపాధ్యాయులు పెద్ద రాజు ను విద్యార్థులు సన్మానించారు విద్యార్థులు వివిధ సాంసృతిక కార్యక్రమాలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీలకు రుణాలు పంపిణీ చేయాలి.

## ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి యూనుస్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీలకు రుణాలను పంపిణీ చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలల క్రితం ఆరాటేంగా మైనార్టీలు సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు పెట్టుకోమని ప్రకటనలు చేసిందని రుణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది మైనార్టీలు దరఖాస్తు చేశారని చెప్పారు . కానీ నేటి వరకు ఎటువంటి పురోగతి లేకపోవడం విచారకరమని ఎస్ ఎండీ యూనుస్ అన్నారు. గత రెండు సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వం బడ్జెట్లో భారీ ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని కానీ వాటిని విడుదల చేసి ఖర్చు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఎస్ ఎండీ యూనుస్ ధ్వజమెత్తారు. గత 15 నెలలలో మైనార్టీలకు ఎంత ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఖాజావలి డిమాండ్ చేశారు. మైనార్టీలు ముఖ్యంగా యువత సబ్సిడీ రుణాలు వస్తే తమ కాళ్ళ మీద తామే నిలబడవచ్చుని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా బలపడవచ్చని భావిస్తున్నారని ఈ ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం గండి కొట్టడం బాధాకరమని ఖాజావలి ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీ సంస్థల పట్ల ప్రత్యేకమైన ప్రేమ చూపిస్తుందని వాటిని బలోపేతం చేస్తుందని మైనార్టీలు భావించారని కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సైతం ఐదు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను మైనార్టీలకు అందిస్తామని హామీ ఇచ్చిందని, దురదృష్టవశాత్తు ఆ హామీ కాగితాలకే పరిమితం కావటం శోచనీయమని, నేటి వరకు ఒకరికి కూడా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందలేదని ప్రభుత్వం వెంటనే స్పందించాలని అర్హులైన పేద మైనార్టీలకు రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రుణాల విషయంలో అధికారులను కలిస్తే ఇప్పటివరకు తమకు బడ్జెట్ రాలేదని వచ్చినప్పుడు రుణాలు ఇస్తామని చెబుతున్నారని బడ్జెట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రుణాలు ఇస్తారో స్పష్టంగా ప్రకటించాలని ఆయన కోరారు. మైనార్టీలకు ఇచ్చిన ఏ హామీ నేటి వరకు నెరవేరలేదని చంద్రబాబు పట్ల నమ్మకంతో ముస్లింలు ఓటేశారని ముస్లింల ఆశలను చంద్రబాబు నిజం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ప్రభుత్వం వెంటనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు విడుదల చేసి పేద ముస్లింలకు రుణాలను సత్వరమే అందజేయాలని ఆయన కోరారు. లేనియెడల ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# గడివేముల మోడల్ స్కూల్ ను తనికి చేసిన పర్యవేక్షణ అధికారి..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండల ఏపీ మోడల్ స్కూల్ శుక్రవారం అకాడమీక్ మానటరింగ్ ఆఫీసర్ సలీం భాష ఆకస్మిక తనిఖీ చేశారు, పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను అలాగే విద్యా శక్తి ప్రోగ్రాం నిర్వహణ అసెస్మెంట్ పుస్తకాల తనిఖీ ఉపాధ్యాయులకు కరదీపికల పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు, అలాగే విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శైలజ మేడం సహచర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు..

# తెలుగు భాషను బ్రతికించుకుందాం

:కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం బీసీ అండ్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... దేశభాషలందు తెలుగు భాష లెస్స అని తెలిపారు. తెలుగు కవి గిడుగు రామమూర్తి జయంతి సందరరేగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయనను గౌరవించడానికి ఆయన జయంతి నాడు తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు తెలుగు భాష పై మక్కువ పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్ఎన్టీ డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగధిపతి మాధవన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధరం, విభాగాధిపతులు, అధ్యాపకులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ( పి ఆర్వో ) ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రాధాన్యతను పెంచిన గిడుగు



పాణ్యం,ఆగస్టు 29,పల్లె వెలుగు : వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు,బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతి సందరరేగా నేడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం అందరికీ తెలిసిందే.తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా గిడుగు రామ్మూర్తి జయంతినే మాతృ భాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది.వ్యవహారిక తెలుగు భాషకు పునాదివేసి జీవజవాలు కలిగించడానికి జీవితాంతం కృషి చేసిన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషకు వెలుగు శిఖరమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీనియర్ తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ పివి రామన్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అర్థం అయ్యే రీతిలో వాడుక భాషను ప్రోత్సహించిన మహానుభావుడు గిడుగు రామ్మూర్తి అని అన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రులకు చిరస్మరణ ఆంగ్లేయుడు సి.పి .బ్రౌన్ గురించి తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఇన్చార్జి ప్రిన్సిపల్ సయ్యద్ బాబు తానా మహాసభల ప్రత్యేకతను వివరించారు.అలాగే ఆలిగర్ యూనివర్సిటీ మరియు దీన్ని బెనరస్ హిందూ యూనివర్సిటీలలో సైతం తెలుగు ఒక భాషగా, సబ్జెక్టుగా చాలా కాలం క్రితంమే ప్రవేశ పెట్టడం జరిగిందని,దేశంలోని ఇతర ప్రాంతాలు ఇతర దేశాలు,దేశం పట్ల తెలుగు భాష పట్ల చూపిస్తున్న మక్కువ మన తెలుగువారికి లేకపోవడం శోచనీయం.ఈ కార్యక్రమంలో సివిక్స్ లెక్చరల్ సురేష్,కళాశాల సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం





## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రతి శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందడుగులు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "ఓపెన్ ఫోరం" కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పౌరులు ఎల్ఆర్‌యస్, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై అర్జీలు సమర్పించారు. పలువురు సందేహాలను వ్యక్తం చేయగా, కమిషనర్ నివృత్తి చేశారు. కొన్ని సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని పౌరులు కూడా కమిషనర్ దృష్టికి తీసుకోరాగ, అక్కడిక్కడే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులను కారణాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు "ఓపెన్ ఫోరం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రజల్లో తలెత్తుతున్న సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కరించడమే ఈ ఫోరం ముఖ్య ఉద్దేశమన్నారు. పౌరులకు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చున్నారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రజలు చెప్పాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను వెంటనే ఆదేశిస్తున్నానని తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో మరింత పారదర్శకత పెంపుదలకు దోహదపడతాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతమైన సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిపిపి బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం: గణేశ్ ఉత్సవాల వేళ సామాజిక బాధ్యత

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: గణేశ్ ఉత్సవాల సందరరేగా నగరంలో పండుగ శోభ వెల్లివిరిసింది. ఈ ఉత్సాహపూరిత వాతావరణంలో, స్థానిక యువత సామాజిక బాధ్యతను చాటుతూ అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు, స్థానిక టూటౌన్ పోలీసులు సహకారంతో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టూటౌన్ సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువకులు కేవలం పండుగ ఆనందంలో మునిగి తేలకుండా, సమాజానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సీఐ ప్రశంసించారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అత్యంత అవసరమని, స్వఛరేదంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఎందరో ప్రాణాలను కాపాడవచ్చునని ఆయన తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి ఏటా పండుగను వేడుకగా జరుపుకోవడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలనే సంకల్పంతో ఈసారి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. శిబిరానికి వచ్చిన దాతలు అధిక సంఖ్యలో రక్తదానం చేసి, తమ సామాజిక స్పృహను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు, మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ చొరవను కర్నూలు నగర ప్రజలు అభినందించారు.



# రైతులకు నష్టం జరక్కుండా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా

# మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి





## నాణ్యత పేరుతో మరీ తక్కువకు కొనుగోలు చేయవద్దని ట్రేడర్లకు సూచించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

## ఉల్లి ధరల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం అని రైతులకు తెలిపిన కలెక్టర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రైతులకు నష్టం జరక్కుండా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు..శుక్రవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తో కలిసి జిల్లా కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించారు..ఉల్లి విక్రయాలపై రైతులతో మాట్లాడి, అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ఉల్లి రైతులతో మాట్లాడారు.. ఉల్లి నాణ్యతను పరిశీలించారు.. పంట దిగుబడి ఎంత వచ్చింది, గత సంవత్సరం ఎంత రేట్ వచ్చింది, ఈ ఏడాది ఎలా ఉంది అని రైతులతో ఆరా తీశారు..వర్షాల వల్ల పంట దెబ్బ తినిందని, రేట్ చాలా తక్కువగా ఉందని రైతులు కలెక్టర్ కు వివరించారు.. ఈ అంశాన్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ రైతులకు చెప్పారు.. అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ కు ఎంత పరిమాణంలో ఉల్లి వస్తోంది, ఎంతమంది లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు, అమ్మకాల వివరాల గురించి అధికారులతో ఆరా తీశారు..రైతులకు ప్రయోజనం కలిగేలా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరగాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు..లైసెన్స్ కలిగిన వ్యాపారులతో కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు..రైతు బజార్లలో కూడా ఉల్లి కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు.వ్యాపారులు నాణ్యత పేరుతో మరీ తక్కువ ధరకు కొంటే ఎలా అని కలెక్టర్ వ్యాపారులను ప్రశ్నించారు.. మహారాష్ట్ర ఉల్లి చాలా ఉండటం వల్ల, వర్షాల వల్ల నాణ్యత లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదని వ్యాపారులు కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు..ఉల్లి నాణ్యతను పరిశీలించామని, కొంత బాగానే ఉందని, నాణ్యత పేరుతో 4 రూపాయలకు, 5 రూపాయలకు కొంటే ఎలా అని కలెక్టర్ ట్రేడర్లను ప్రశ్నించారు..ధరల విషయంలో సహేతుకంగా వ్యవహరించాలని కలెక్టర్ వ్యాపారులకు సూచించారు. రైతులు ఉల్లిని లేట్ ఖరీఫ్ లో సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.. కోడుమూరు లో ఉల్లి విక్రయాలు జరిగేలా మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు ను ఆదేశించారు.. గతంలోనే ఈ అంశంపై చర్చించి, ప్రతిపాదనలు పంపాలని సూచించమని, వెంటనే ఎస్టిమేట్స్ వేయించి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సి బెళగల్, కోడుమూరు, గూడూరు తదితర మండలాల రైతులకు దూరం తగ్గి, ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని మార్కెట్ యార్డ్ లో పనులు నెమ్మదిగా సాగడం పట్ల కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ఏంటని మార్కెటింగ్ ఎడిని ప్రశ్నించారు..జాప్యం లేకుండా పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ అజ్మత్ బీ, మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, హార్టికల్చర్ ఏడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి, ఆర్డీవో సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా ధ్రువీకరణ పత్రాలను క్షుణ?ంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఈఓ ను ఆదేశించారు..శుక్రవారం మెగా డీఎస్సీ 2025 కు సంబంధించి నన్నూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న శ్రీనివాస బీఎడ్ కాలేజీ లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తూ వెరిఫికేషన్ గురించి అధికారులతో ఆరా తీశారు... సర్వర్ సమస్యలు లేకుండా, నిరంతర విద్యుత్ సౌకర్యంతో హై ఇంటర్నెట్ స్పీడ్ తో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు ఎక్కడా ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాప్యం కాకుండా ద ృవీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సర్టిఫికెట్ల పరిశీలనకి సంబంధించి ఏరోజుకారోజు వ్యక్తిగత లాగిన్లలో సమాచారం అందుతుందని డీఈఓ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు అబ్రహాం, ప్రతాపరెడ్డి, కడప ప్రాంతీయ సంచాలకులు శామ్యూల్ , శ్రీనివాస బీఎడ్ కాలేజి ఇంచార్జి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, డీఈఓ శామ్యూల్ పాల్ , నంద్యాల డిఈఓ జనార్దన్ రెడ్డి, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వచ్చే నెల ఏడవ తేదీ లోపు ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు ఖాళీ చేయాలి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరం లోని ఏ.బి,సి క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు వచ్చే నెల ఏడవ తేదీ లోపు ఖాళీ చేయాలని జిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఏబీసీ క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్ లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఏ,బీ,సీ క్యాంపుల్లోని ప్రభుత్వ క్వార్టర్స్ లో అక్రమంగా నివసిస్తున్న వారు సెప్టెంబర్ 7వ తేదీ లోపు ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరించారు.. ఖాళీ చేయని పక్షంలో రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో కూడిన బ ృందం ద్వారా ఖాళీ చేయించడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ

## విభాగాల సమన్వయంతో పనులు చేయాలని ఆదేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క ృష? ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 9 మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పైకప్పులపై వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య తనిఖీదారులకు సూచించారు. అలాగే హోర్డింగుల నాణ్యత, స్థితిగతులను పట్టణ ప్రణాళిక విభాగం క్రమం తప్పకుండా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.అన్ని మున్సిపల్ షాపుల్లో పైకప్పులు, బయట గోడలు మరియు అవసరమైన మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కమిషనర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్.ఓ. జునైద్, ఆర్.ఐ. రాజు, తిప్పన్న, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డురాదు

## పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు

## తల్లిదండ్రులు మ ృతి చెందిన దుఃఖాన్ని దిగమింగుతూ డీఎస్సీలో ఏడవ ర్యాంకు సాధించిన మహారాజు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 29...** చదువుకు పేదరికం అడ్డ రాదని తల్లిదండ్రులు మ ృతి చెందిన దుఃఖాన్ని దిగమింగుతూ డీఎస్సీలో జిల్లా లో ఏడవ ర్యాంకు సాధించిన మహారాజ్ ఆదోని పట్టణంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి కాలనీ కి చెందిన చెందిన లేట్ తిమ్మారెడ్డి, వెంకటలక్ష్మి వీరు రెండు సంవత్సరాల క్రితమే మ ృతి చెందారు అదే దుఃఖముతో బాధతో రోజుకు 10 నుంచి 18 గంటలు రాత్రింబవళ్లు కష్టపడి చదివి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్76.45 డీఎస్సీలో ఉత్తీర?త సాధించాడు చిన్నప్పుడు నుంచి టీచర్ ఉద్యోగం సాధించాలనే తపనతో డీఎస్సీ లో ఉత్తీర?త సాధించారు ఒకవైపు తల్లిదండ్రులను మ ృతి చెందారు మరోపక్క ఆర్థిక ఇబ్బందులు రెండు ప్రధాన సమస్యలుగా ఎదుర్కొన్నాయి అయినప్పటికీ తల్లిదండ్రులను పోగొట్టుకున్న బాధను మరోవైపు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం చదువు కోవడం మొదలుపెట్టాడు తమ్ముడు విష? సెంట్రింగ్ పనికి వెళ్తూ తెచ్చిన డబ్బుతో ఇంట్లో కాలం గడుపుతూ మరోపక్క మహారాజ్ ట్యూషన్ చెప్తూ ప్రైవేటు స్కూల్లో ప్రైవేట్ టీచరుగా చెప్పుతూ వచ్చిన డబ్బుతో ఇద్దరూ జీవనం కొనసాగించేవారు ఏదేమైనప్పటికీ పేదరికం చదువుకు అడ్డురాదని మనం కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని మహారాజ అన్నాడు మా తల్లిదండ్రులు బతికి ఉంటే వాళ్ళు చాలా సంతోషపడే వాళ్ళు నాకు అది ఒక చిన్న బాధ

# తెలుగు భాషా అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు.

## కరస్పాండెంట్ మల్లెల శీను..



**మహానంది, పల్లె వెలుగు** గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషా అభ్యున్నతికి క ృషిచేసి తన జీవితాన్ని త్యాగం చేశారని కరస్పాండెడ్ మల్లెల శీను పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శివరామక ృష? పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, గిడుగు వెంకట రామమూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ..తెలుగు భాషా అభ్యున్నతికి యనలేని సేవ చేసిన వెంకట రామమూర్తి పంతుల జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ఆయనను ప్రేమించడం అంటే ఆయన సిద్ధాంతాలను, శ్రమను ప్రేమించడమేనని చెప్పారు. ఆయన అనుసరించిన బాటలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ.. ప్రతి క్షణం తెలుగు ఔన్నత్యం కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుఖ వ్యాధుల పట్ల విద్యార్థులకు ఐ ఈ సి క్యాంపియన్.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** బండి ఆత్మకూరు మండలం. ఈర్నపాడు గ్రామంలో ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో జెడ్ పి పి హెచ్ స్కూల్ హెచ్ఎం బి గోపాల్ శెట్టి హెచ్ఐవి/ఎయిడ్స్ , సుఖ వ్యాధుల పట్ల మరియు డ్రగ్ డి- ఆడిక్షన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మీరామ్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని అన్నారు . చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు.హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా,హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఆర్ టి కేంద్రాలు, లింక్ ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం - 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివ ృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో , డి శకుంతల భాయ్ లింక్ వర్కర్, టీచర్స్ ఎల్ చంద్రశేఖరు, సుబూర్ భాష, ఆశా వర్కర్ సుశీలమ్మ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# కోసిగిలో ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కమిటీ వినతి





కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కమిటీ నాయకులు వీరేష్ రాముడు శుక్రవారం శుక్రవారం హార్టికల్చర్ అధికారులు అపర? మేడం గారికి విలేజ్ ఆర్టికల్చర్ అధికారి ఇందిరా మేడం గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కోసిగి మండలంలో వందలాది ఎకరాల్లో రైతులు ఉల్లి పంటను సాగు చేస్తున్నారని ఉల్లి పంట సాగుకు ఎకరాకు 50 వేల నుండి 70 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని వారు అన్నారు ఉల్లి కి కుళ్ళు తెగులు సోకడంతో దిగుబడి తగ్గిందని మరోవైపు కాస్త కూసో వచ్చిన దిగుబడికి మార్కెట్లో ధర పడిపోవడంతో పంట కోసం పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు రావడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు చాలామంది రైతులు ఉల్లి పంటను మార్కెట్ కు తీసుకుపోకుండా పొలాల్లోనే దున్నివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని కోసిగిలో ఏర్పాటు చేసి క్వింటాల్ 1200 రూపాయలు ప్రకారం కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని అదేవిధంగా నష్టపోయిన ఉల్లి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతులు ప్రకాష్ నరసింహులు బసన్న ఈరన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# బాలు మృతి ఆయన కుటుంబానికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** బాలు మ ృతి ఆయన కుటుంబానికి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఎం మాజీ జిల్లా నాయకులు మస్తాన్వలి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూచిన్న వయసులోనే బాలు చనిపోవడం ఆయన కుటుంబానికి తీరని లోటు అని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.దళిత కుటుంబంలో నుండి వచ్చి పార్టీ ఆఫీసులో ఉంటూ విద్యార్థి యువజన సంఘాల బాధ్యతలు నిర్వహించి పార్టీ సభ్యులు గా కొనసాగుతూ పార్టీ నిర్మాణంలో ఇమడలేక పార్టీ నుండి వెళ్ళిపోయి సిపిఐ లో చేరి ఆ తర్వాత రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చేరినట్లు తెలిపారు. బాలు మంచి గాయకుడు కూడా అని ఆయన మ ృతికి సిపిఎం మాజీ జిల్లా నాయకులు మస్తాన్వలి సంతాపం తెలిపారు.

# గణపయ్య విగ్రహాలను వీధివీధుల్లో ఊరేగించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం



**పల్లె వెలుగు రాయదుర్గం ఇన్చార్జ్** రాయదుర్గం తాలూకాలోని అన్ని మండల కేంద్రాల్లో మరియు గ్రామాల వీధుల్లో వెలసిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ఊరేగించడం జరిగింది ఇంతకుముందు పోలీసులు సూచించిన విధంగా మూడు రోజుల్లోనే వినాయక నిమజ్జనం జరగాలని చెప్పడంతో మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో భక్తులు వినాయక విగ్రహాలను పలు వాహనాల్లో వీధుల్లో ఊరేగిస్తూ ఎలాంటి సంఘటనలు జరగకుండా చెరువు కాలువలు బావుల వద్దకు పిల్లలను తీసుకుపోవద్దని పోలీసులు ముందే సూచించడం జరిగింది ఇందులో భాగంగానే అన్నిచోట్ల భక్తులు భక్తిశ్రద్ధలతో మేళాలు తప్పెట్లు మధ్య సంబరాలతో ఎలాంటి సంఘటన జరగకుండా వినాయక నిమజ్జనం చేయడం జరిగింది

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కరువైన క్లీనింగ్ వర్కర్స్




**జనరల్ ఓపి దగ్గర తెప్పలు తిప్పలు వాడిన ఇంజక్షన్లు దూది పనికిరాని డబ్బాలు రోగులకు దర్శనమిస్తున్న చెత్త చెదారం ఆసుపత్రిలో ఇలా ఉంటే మాకు రోగాలు ఎలా బాగా అవుతాయి ఆసుపత్రికి వచ్చిన రోగుల ఆవేదన**

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 29** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఆసుపత్రిని క్లీనింగ్ చేసే వర్కర్స్ లేరా లేకపోతే సూపరెంటెంట్ ఆసుపత్రి గురించి పట్టించుకోరా ఆసుపత్రి ఎంట్రెన్స్ జనరల్ ఓపి దగ్గరే వాడిన సూదులు దూది, మనుషులు ఎక్కించిన సెలూన్, ఖాళీ డబ్బాలు, టాబ్లెట్ ప్యాకింగ్ వచ్చిన డబ్బాలను అక్కడే కుప్పలు తిప్పలుగా పారేయడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు చూసి ఆశ్చర్యపోయారు ఇదేంటి పరిస్థితి ఓపి దగ్గర ఇలా ఉంటే మొత్తం ఆసుపత్రిలో ఎలా ఉంటుందో తెలియదని వాపోతున్నారు ఓపి చూపించుకుని టాబ్లెట్ తీసుకోవాలన్నప్పుడు పక్కనే పడి ఉన్న వాడిన సూదులు, ఆ దూది, రోగులు తొక్కితే ఆ రోగి ఉన్న రోగాలు కూడా మనకు వస్తాయేమో అని భయంతో రోగులంటున్నారు కేంద్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గవర్నమెంట్ ఆసుపత్రి బాగు చేయాలే ఉద్దేశంతో భారీ బడ్జెట్లో నిధులు విడుదల చేసి చేశారు అలాగే గత ప్రభుత్వంలో కొన్ని కోట్లు వెచ్చించి ఆసుపత్రి రూప రేఖలు మార్చారు అయినా రోగులకు మాత్రం అందని ద్రాక్ష మాదిరిగా వైద్యం అందుతుంది ఆసుపత్రికి నిన్నటి దినమున ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్ తనిఖీ చేశారు 24 గంటలు గడవకముందే ఇలా చెత్తాచెదారం ఉంటే ఎలా అని రోగులు వాపోతున్నారు ఈ ఆస్పత్రికన్నా డబ్బులు పోతే పోనీ ప్రైవేట్ ఆస్పత్రికి పోవడం మంచిదన్నారు ఇప్పటినుంచి అయినా పై అధికారులు, సబ్ కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఆసుపత్రి నీ పట్టించుకోవాలని వచ్చిన రోగులు రాబోతున్నారు





# బాల అకాడమీ పాఠశాలలో ఘనముగా తెలుగు దినోత్సవం మరియు స్పోర్ట్స్ డే.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠాశాలలో ఆగష్టు 29 వ తేది అనగా శుక్రవారము తెలుగు భాషాదినోత్సవమును మరియు స్పోర్ట్స్ డే ఘనంగా చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన పాఠాశాల డైరెక్టర్ రవీంద్రనాథ్ , మరియు ప్రిన్సిపల్ మాధవి లత హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశీ భాషలయందు తెలుగు భాష లెస్స' అని కీర్తించడ బడిన మన తెలుగు భాష. అజంత భాష అనీ, గ్రాంధిక భాషలోని తెలుగు భాషను వ్యవహారిక భాషలోనికి రావడానికి నిరంతం క ృషి చేసిన గిడుగు రామ్మూర్తి జయంతినే మనం తెలుగు భాష దినోత్సవముగా జరుపుకుంటున్నాము అని తెలిపారు. పిల్లలు మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉండాలంటే స్పోర్ట్స్ (క్రీడలు) చాలా అవసరం స్పోర్ట్స్ యొక్క ప్రాముఖ్యత ను గురించి తెలియజేసిన ప్రముఖ హాకీ ఆటగాడు అయిన ధ్యాన్ చంద్ జన్మదినం కూడా ఆగష్టు 29 వ జరుపుకోవడము జరుగుతుందని అన్నారు. అందుకే ఈ రోజున స్పోర్ట్స్ డే జరుగుకోవడము జరుగుతున్నదని పాఠాశాల చిన్నారు తమదైన శైలిలో ఉపన్యాసాలు మరియు పొడుపు కథలు, ఇంకా అనేక సాంస్క ృతిక కార్యక్రమాలతో ఆనందంగా జరుపుకోవడం జరిగినదూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా మాత ృభాష మరియు క్రీడా దినోత్సవ వేడుకలు...




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో మాత ృభాషా దినోత్సవము మరియు క్రీడా దినోత్సవం చాలా ఘనంగా జరిగాయి. తెలుగు భాష దినోత్సవమునకు ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ తెలుగు భాషని గ్రాంధిక భాష నుండి వ్యవహారిక భాషగా మారడానికి క ృషిచేసి "వ్యవహారిక భాష ఉద్యమం" నడిపిన గిడుగు రామమూర్తి పంతులుగారి జయంతిని తెలుగు భాషా దినోత్సవముగా జరుపుకుంటున్నాము. మాత ృభాష మన సంపాదనకు ఎంతో ఉపయోగపడుతుంది అనే ఆలోచన రానీయకూడదు. అలా ఆలోచించిన కూడా భాష ఒక రకమైన సంపద. తెలుగు మనలోని ఆలోచనలను వెలిగించి, భాష ఆధారంగా భావాలను పెంపొందించుకొని వ్యక్తీకరించే ప్రయత్నం చేస్తే ఆ సంపద మన సొంతమవుతుంది అని మాట్లాడారు. తరువాత పాఠశాల ఏ. ఓ శ్రీ ఎం. బి.ఎన్. రాఘవేంద్రరావు మాట్లాడుతూ తెలుగు భాషను ప్రోత్సహించడం, వ్యవహారిక భాష వాడకాన్ని పెంచడం మరియు తెలుగు భాషాభివ ృద్ధిని ప్రోత్సహించడం, గిడుగు వెంకట రామమూర్తి గారు వ్యవహారిక భాషోద్యమానికి పితామహుడిగా పేరుగాంచారు. ఆయన భాషను గ్రాంథికం నుంచి ప్రజలు మాట్లాడే వాడుక భాషలోకి మార్చడానికి క ృషి చేశారు. తరువాత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తెలుగు భాష దినోత్సవము మరియు క్రీడా దినోత్సవం గురించి మాట్లాడారు. వ్యాసరచన పోటీలలో వక్త ృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 29** హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవం గజ్జహల్లి గ్రామంలో జనసేన నాయకులు ఘనంగా జరుపుకున్నట్లు జనసేన యువ నాయకుడు తాయన్న తెలిపారు. స్థానిక ఆర్డిటి క్రికెట్ నెట్ ప్రాంగణంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జ్ఞాపకార్థం హాకీ మ్యాచ్ నిర్వహించారు. అనంతరం తాయన్న మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రోజు వ్యాయా మం, క్రీడల సాధన చేయాలన్నారు. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన దళిత నాయకుడు తలారి వీరేష్ , సుగురు మౌనేష్ గంటేల రంగప్ప, పైగేరి వెంకటేష్ ,రమేష్,శరణ,విజయ్, శివ శంకర్, ఓబులేష్ , అశోక్,షెకన్నా,పి వీరేష్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం

**మాజీ సీఎం జగన్ డీఎస్సీ ఇస్తానని యువతకు మోసం చేశారు**

**టీచర్లకు ఇబ్బంది పెట్టి ధర్నా చేసే పరిస్థితికి తీసుకొచ్చిన వైసీపీ**

**14 ఏళ్ల సీఎం హోదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది**

**ఇంతమందికి అవకాశం కల్పించిన మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**అమ్మకు, చెల్లికి, ప్రజలకు మోసం చేసిన జగన్**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 29** కూటమి ప్రభుత్వం 16, 347 మెగా డీఎస్సీని దిగ్విజయంగా పూర్తి చేసిందని ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం డీఎస్సీకి సమాధి కట్టిందని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ డిఎస్సి అసలు పట్టించుకోకుండా ఒక్క నోటిఫికేషన్ కూడా ప్రకటించడలేదన్నారు. దొడ్డిదారిన యువత బాగు పడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియ ను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి వైసిపి పార్టీ ఓర్వలేక బురద చెల్లుతున్నారని మండిపడ్డారు. నాడు నేడులో కేవలం రంగులు పూసి అవినీతి చేసి దండుకున్నారన్నారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసిన వైసీపీ 14 నెలల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హోదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపి 1 లక్ష 80 వేల 208 పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూరా ్ గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులుభర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బదుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బదులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా క ృషి చేస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి రైల్వే లైన్ కేంద్ర ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం గ్రీవెన్స్ లో ప్రజా సమస్యలకు పరిష్కారం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలులోని మాధవి నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన వివిధ వర్గాల ప్రజల నుండి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ ఆమెకు వినతిపత్రాలు సమర్పించారు. వాటిని స్వీకరించిన అనంతరం, గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# శాంతిరాం ఫార్మసీలో ఘనంగా జాతీయ క్రీడా తెలుగు భాషా దినోత్సవాలు



**పాణ్యం,ఆగస్టు 29 పల్లె వెలుగు :** శాంతిరాం ఫార్మసీ కళాశాలలో జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కళాశాలలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, త్రోబాల్, చెస్, క్యారంస్, మ్యూజికల్ చైర్స్ మరియు తగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలసి క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని "దేశభాషలందు తెలుగు లెస్స" అనే నినాదంతో గిడుగు వెంకట రామమూర్తి గారి జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తెలుగు భాషా ప్రాధాన్యతను తెలియజేస్తూ వ్యాసాలు, ప్రసంగాలు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన చెట్టి మాట్లాడుతూ, "క్రీడలు శారీరక ద ృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని,అలాగే మన మాత ృభాష తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో కొనసాగుతున్న వినాయక నిమజ్జన ఉత్సవాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలో వినాయక నిమజ్జన ఉత్సవాలు మూడో రోజు కూడా ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలు ఇదే స్ఫూర్తిని ఐదో రోజు, తొమ్మిదో రోజు జరిగే నిమజ్జనాల్లోనూ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మూడో రోజున జిల్లావ్యాప్తంగా మొత్తం 2,757 విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఇందులో కర్నూలులో 612, ఆదోనిలో 143, ఎమ్మిగనూరులో 832, మరియు పత్తికొండలో 1170 విగ్రహాలు ఉన్నాయి. నిమజ్జనం జరిగే ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారని ఎస్పీ తెలిపారు. నిమజ్జనం ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే, గణేష్ ఉత్సవ నిర్వాహకులకు కూడా పలు సూచనలు చేశారు. నిమజ్జనం ప్రదేశాలకు చిన్నపిల్లలను, వ ృద్ధులను దూరంగా ఉంచాలని కోరారు. వర్షం పడినప్పుడు విద్యుత్ తీగల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నిమజ్జనం ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు, నిర్వాహకులు సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలను కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అందించే సహకారాన్ని ప్రజలందరూ కొనసాగించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, డయల్ 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ విక్రంత్ పాటిల్ సూచించారు.

# గగ్గటూరు గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**పాణ్యం, ఆగస్టు 29, పల్లె వెలుగు :** పాణ్యం మండలం గగ్గటూరు గ్రామంలో బానసంచాలో పేలుస్తూ డప్పు వాయిద్యాల నడుమ కుంకుమలు చల్లుకుంటూ వసంతాలతో ఊరేగింపుగా గ్రామస్తులంతా కలసిమెలసి ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గగ్గటూరు వైసిపి సీనియర్ నాయకులు హెల్పింగ్ %డ% సొసైటి అధ్యక్షులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఎంతో ఉత్సాహంగా ఇతర జిల్లాల నుండి పట్టణాల నుండి ఇతర ప్రాంతాల నుండి గగ్గటూరు గ్రామానికి చేరుకొని గ్రామ ప్రజలు గణనాథుని నిమర్జనం వేడుకలో పాల్గొనడం శుభ పరిణామం అన్నారు గ్రామస్తుల ఐక్యత కలిగి ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు గగుటూరు గ్రామంలో వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన వేలం పాటలో ఈ సంవత్సరం 41,000 వేల రూపాయలకు పాడిన గగ్గటూరు గ్రామానికి చెందిన సద్దల శివ మోహన్ రెడ్డి గణేష్ లడ్డూను వేలంపాట పాడి లడ్డు ను దక్కించుకున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ నిమజ్జనోత్సవం కుల మత లకు అతీతంగా పార్టీలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహ ఉల్లాసాలతో విజయవంతంగా ముగిసింది అని తెలిపారు.

# నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన సదస్సు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నవజాత శిశువుల సంరక్షణ చాలా ముఖ్యమని, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు అన్నారు. కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హిమాలయ వెల్‌నెస్ కంపెనీ ఆధ్వర్యంలో నవజాత శిశువుల సంరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతికల కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నవజాత శిశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నర్సింగ్ ట్యూటర్లు, శిక్షణ పొందుతున్న మహిళా, పురుష సిబ్బంది, మరియు ఆసుపత్రి సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమీ మెడ్‌వైజరీ సొసైటీ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ప్రతినిధి ప్రకాష్ అమ్మ, పీడియాట్రిక్ హెచ్ఓడీ డాక్టర్ విజయనంద్ బాబు, గైనిక్ హెచ్ఓడీ డాక్టర్ సావిత్రి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ మంజుల రాణి, నర్సింగ్ కళాశాల ట్యూటర్లు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణపై అందరికీ ఉపయోగపడే సమాచారాన్ని అందించింది.



# ఘనంగా వినాయక నిమజ్జనం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండలంలో వినాయక చవితి పండుగకు ముగింపు పలుకుతూ గణనాథుల నిమజ్జనం శుక్రవారం ఘనంగా జరిగింది. మండలంలో సుమారు 116మండపాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం అనేది కేవలం విగ్రహాన్ని నీటిలో కలపడం మాత్రమే కాదు, ఇది ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యతలతో కూడిన ఒక విశిష్టమైన పండుగ. వినాయక నిమజ్జనం హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఘట్టం. ఈ పండుగ గణేశుడిని పూజించడం, ఆయన అనుగ్రహం పొందడం కోసం జరుపుకుంటారు. నిమజ్జనం అనేది గణనాథుడు తన లోకానికి తిరిగి వెళ్లే ప్రయాణాన్ని సూచిస్తుంది. భక్తులు తమ కోరికలను గణేశుడికి తెలియజేసి, ఆయన ఆశీర్వాదం పొందుతూ ఈ వేడుకలో పాల్గొంటారు. వినాయక నిమజ్జనం ప్రకృతితో మనకున్న సంబంధాన్ని కూడా గుర్తు చేస్తుంది. మట్టితో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరిగి, తిరిగి ప్రకృతిలో కలిసిపోతాయి. ఇది జీవితం యొక్క చక్రం, పునర్జన్మ, ప్రకృతి పట్ల గౌరవాన్ని సూచిస్తుంది. ఈ పండుగ పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాముఖ్యత ఇస్తుంది, సహజమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. రుద్రవరంలో గణేశుడి నిమజ్జన ఉత్సవాలు వైభవంగా సాగాయి. ఉత్సవ విగ్రహాలను వివిధ వాహనాలలో అలంకరించి, గ్రామ వీధులలో ఊరేగించారు. చిన్న, పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా అందరూ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తి గీతాలు, నృత్యాలతో వాతావరణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. భక్తులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పాలు పంచుకున్నారు. వినాయక నిమజ్జనం కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదు, సమాజంలో ఐక్యతను పెంపొందించే ఒక గొప్ప అవకాశం. ఈ ఉత్సవాలు గ్రామస్తులందరినీ ఒకచోట చేర్చాయి. భక్తులు తమ ఇళ్ల వద్దకు గణనాథుడు రాగానే కర్పూరం సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిమజ్జనం అనంతరం, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, సహాయ గుణాన్ని పెంపొందించాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం.

### ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో దేవీ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దేవస్థానం ప్రధాన కార్యాలయంలో వేదపండితులు రవిశంకరఅవధాని, నాగేశ్వరశర్మ, ఆలయ ప్రధానార్చకులు అర్జునశర్మతోపాటు అర్చకులతో దసరా నవరాత్రి మహోత్సవాలను నిర్వహించేందుకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 22న ప్రారంభమై అక్టోబర్ 2వ తేదీ వరకు అమ్మవారికి నిత్య అలంకారాలు, పల్లకిసేవలు,వాహనసేవల్లో ఉత్సవాలు, దాతలు, భక్తులకు దైవదర్శనాల కల్పనలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకునేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్మవారిని 3 రోజులపాటు చేయాల్సిన అలంకారాల్లో 22న శైలపుత్రిదుర్గ, 23న బ్రహ్మచారిణిదుర్గ, 24న చంద్రఘంట దుర్గ, 25 న కూష్మాండదుర్గ, 26న స్కందమాత దుర్గ, 27న కాత్యాయనీదుర్గ, 28న కాళరాత్రిదుర్గ, 29న మహాగౌరీ దుర్గ, 30న సిద్ధిధాత్రిదుర్గ, అక్టోబర్ 1న కామేశ్వరీదేవి అమ్మవారు, 2న దశమి పండుగను పురస్కరించుకొని పురా?హుతి, శమీపూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు ఈ దసరా ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, బి. నీలకంఠంరాజు, సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు

### పలుచోట్ల వైభవంగా నిమజ్జనం
### కనుల పండుగగా శోభయాత్ర
### నృత్యాలతో హోరెత్తించిన యువత





**సి.బెళగల్ పల్లె వెలుగు ఆగస్టు 29** సి బెలగల్ మండల వ్యాప్తంగా మూడు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరారు వాడవాడల కొలువుదీరిన గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు ధూప దీప నైవేద్యాలతో విశేష పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు ఆయా చోట్ల ఉత్సాహంగా సాగిన శోభయాత్రలో డప్పుచప్పులకు అనుగుణంగా యువతి యువకులు నృత్యాలు చేశారు చిన్నారులు కోలాటాలాడి సందడి చేశారు గణపతి బప్పా మోరియా నినాదాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి సి బెలగల్ చెరువులో నిమజ్జనం చేసి వెళ్లిరా విగ్నేశ్వర అంటూ సాగనంపారు ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించిన సి బెలగల్ ఎస్సై పరమేష్ నాయక్ మరియు పోలీస్ సిబ్బంది

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు విభాగాధిపతి సోమ ప్రవీణ్ కార్య క్రమాన్ని ప్రారంభించి భాషా ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు భాష, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం మనందరికీ గౌరవదినమని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు మాట్లాడుతూ మన భాషను కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి విద్యార్థి బాధ్యత. ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పు లేదు, కానీ మన తెలుగు మాధుర్యాన్ని మరిచిపోవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ సందరరేగా విద్యార్థులు కవితలు, వ్యాసాలు, ప్రసంగాలతో తెలుగు భాషా వైభవాన్ని ప్రతిబింబించారు.

# గణనాథుడికి ఘన వీడ్కోలు

### నిమజ్జన వేడుకల్లో ప్రజల కోలాహలం..
### యువతలో వెల్లివిరిసిన భక్తి పారవశ్యం .





**మహానంది, పల్లె వెలుగు** మహానందిలోని అయ్యన్నగర్ తెలుగుంగా ప్రధాన కాలువ వద్ద గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహానంది తహసిల్దార్ రమాదేవి, ఎస్సై రామ్మోహన్ రెడ్డి, మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి లు వినాయకుని ఘాట్ వద్ద వినాయకుని ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన కార్యక్రమం ప్రారంభించారు.ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకుని పూజలు నిర్వహించుకున్నారు.మండలంలోని అధికారుల ఆంక్షల నడుమ, మండపాలు ఏర్పాటు చేసుకుని, విగ్రహాలను కొలువుదిర్చుకున్నారు. మండలంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శుక్రవారం ఎటు చూసినా గణనాథుల నిమజ్జన వేడుకలతో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.యువత భక్తి పారవశ్యంతో సంబరాన్ని అంటేలా జరుపుకున్నారు. జయజయ ధ్వానాలతో మండలం పులకించిపోయింది. పార్వతీ తనయా..పాహిమాం.. గణపతి బప్పా మోరియా..నామస్మరణలతో మార్మోగింది. గత మూడు రోజులుగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథుల ముందు డప్పు, వాయిద్యాలతో, రంగులు చల్లుకుంటూ నిమజ్జనానికి పూజలందుకున్న గణనాథులు శోభాయాత్రగా బయలుదేరి.. వెళ్లొస్తా..వచ్చే ఏడాది మళ్లొస్తానంటూ.. గంగమ్మ ఒడికి చేరగా%ూ% వినాయకా.. వెళ్లి రావయ్యా..మళ్లీ రావయ్యా.. అంటూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. గణనాథుడి నిమజ్జనోత్సవం కనులపండువగా సాగింది. ఈ సందరరేగా నిర్వహించిన శోభాయాత్రతో ఆధ్యాత్మికత సంతరించుకున్నది. ఉదయం నుంచే మండపాల వద్ద పూజలు నిర్వహించి, గణనాథుడి విగ్రహాలను రథంపై ఊరేగించి, మహానంది మండలంలోని అయ్యన్నగర్ గాజులపల్లె గ్రామాల సమీపంలోని తెలుగు గంగ కాలువల్లో నిమజ్జనాలు చేశారు. మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

## పల్లెల్లో ఘనంగా వినాయక నిమర్జనాలు..



**కోసిగి, ఆగస్టు - 29 (పల్లె వెలుగు):** మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా వినాయక నిమర్జనాలు సందరరేగా భక్తుల నోటికి రుచి కనిపించే విధంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధి సాతనూరు, కందుకూరు, అగసనూరు, మూగలదొడ్డి తదితర గ్రామాల్లో వినాయక స్వామి వారికి మూడు రోజుల పాటు ప్రతిష్టాపన చేసి రకరకాల నైవేద్యాలతో స్వామివారిని ఆనందపరిచి, ఈ మూడు రోజులు భక్తులు స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూడు రోజుల్లో తర్వాత శుక్రవారం వినాయక స్వామి వారిని గ్రామాల్లో ఊరేగించి యువత డాన్సులు, చిందులు, నాట్యాలతో భక్తులను ఆకర్షించి, తుంగభద్ర నది తీరాన బొజ్జ గణపయ్య స్వామి వారిని అంగరంగ వైభవంగా నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వినాయక మిత్ర మండలి సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

# బోయలగుంట్లలో ఘనంగా వినాయకుని శోభాయాత్ర

### మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి:







**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** స్థానిక మండల పరిధిలో బోయిలగుంట్ల గ్రామంలో జింకలపేటలోని శివసేన యూత్ సంఘం ఆధ్వర్యంలో సాయంత్రం వినాయకుని శోభాయాత్ర మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శోభా యాత్రలో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని భక్తి గీతాలు, డోలు, తాళాల మధ్య బ్యాండ్ వాయిద్యాలతో, రంగులు సల్లుకుంటూ ఉత్సాహంగా వినాయకుడిని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శివసేన యూత్ సంఘం సభ్యులు శిరివెళ్ళ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ని కలుసుకొని గంధం పూసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిమజ్జనం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక కమిటీ సభ్యులు వాలంటీర్లు, ఆధ్వర్యంలో, పోలీసుల సిబ్బందితో ప్రత్యేక చర్యలు తీసుకొని నిమజ్జన కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు





**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 29** మండలం లోగత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షల నడుమ మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను నిలుపుకోగా మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు శుక్రవారం మధ్యాహ్నం మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్ళి నిమజ్జనం అయ్యారు. వినాయక విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ గణనాధులను భాజాభజంత్రీలతో నిమజ్జనం నిర్వహించారు. స్థానిక మఠంబజారులో వినాయక నిమజ్జంలో కులమతాలకు అతీతంగా పాల్గొన్నారు. నిమజ్జనం సందరరేగా పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఎస్సై దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా భగవాన్ బలరాం జయంతిని వేడుకలు



**దొర్నిపాడు ఆగస్టు 29 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో శుక్రవారం భారతీయ కిసాన్ సంగ్ వారి ఆదేశాల మేరకు బలరాముడు భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి భరత ఖండం పతాకం ఎగురవేసి భగవాన్ బలరాం జయంతిని రైతు దినోత్సవంగ నిర్వహించుకుంటున్నట్లు కిసాన్ సంగ్ కార్యవర్గ సభ్యులు తెలిపారు ఈ సందరరేగా నంద్యాల జిల్లా కిసాన్ సంఘం కార్యవర్గ సభ్యులు సార మేకల హుస్సేనయ్యమాట్లాడుతూ దీని ముఖ్య ఉద్దేశంభగవాన్ బలరాముడు సనాతన కాలంలోనే రైతులను సంఘటితం చేసి గంగానది వంటి నదులకు ఆనకట్ట వేసి నీళ్లు పొలాలకు మళ్లించి రైతు బాంధవుడుగా రైతుబంధు కావడం వల్ల ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రైతు దినోత్సవం చేసుకుంటున్నాము అన్నారు, శ్రీ మహావిషు?వు అవతారంలో ఆదిశేషుడు భూభారాన్నితలపై పెట్టుకుని మోసినందున భూ రక్షకుడు అయినందునఆయన జన్మజాన్ని మనం రైతు దినోత్సవం గా జరుపుకుంటున్నాము, ఈ కార్యక్రమాన్నిప్రభుత్వము నవంబర్ 11న నిర్వహిస్తుంది,కానీ భగవాన్ బలరాం జయంతి రోజునిర్వహించుకుంటున్నామన్నారు ,ఈ కార్యక్రమంలో దొర్నిపాడు గ్రామ సంఘం అధ్యక్షులు అక్కల వేణుగోపాల్ ,టి ,సుధాకర్ హుస్సేన్నా ,సోమశేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ సిద్ది నారాయణ నాగేశ్వరరావుయాదవ్ ,సాలయ్య లింగన్న ,రాజు, రామయ్య రమణయ్య , శంకర్ ఓబయ్య,తదితర రైతు సోదరులు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని అధికారుల ఆంక్షల నడుమ, మండపాలు ఏర్పాటు చేసుకుని, విగ్రహాలను కొలువుదిర్చుకున్నారు. మూడు రోజులుగా పూజలు అందుకున్న వినాయకులను, మేళా తాళాలు డప్పు వాయిద్యాలు మధ్య, చిన్నారులు, యువకులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ, గ్రామ పూరవిధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం...



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం ఆదర్శ పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం ను ఘనంగా పిడి శ్రీనివాసులు తెలుగు ఉపాధ్యాయుడు దివాకర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి పంతులు లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా విద్యార్థులకు కవితా పఠనం, వ్యాసరచన, ప్రసంగ పోటీలు నిర్వహించారు. భాషా ప్రాధాన్యతపై ఉపాధ్యాయులు విలువైన సందేశాలు అందించారు. తెలుగు భాష మాతృస్వరూపమని, దాని పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పిలుపునిచ్చారు.క్రీడా దినోత్సవంలో, తెలుగు భాషా దినోత్సవం లో విద్యార్థులు వ్యాసరచన పోటీలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల వలన శారీరక దారుఢ్యం పెంపొందడమే కాక, జట్టుగా పనిచేసే తత్వం కూడా పెరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పి.డి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి చదువు పట్ల ఆసక్తి ఉంటేనే జీవితం అని అన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు దివాకర్ సార్ మాట్లాడుతూ తెలుగు భాష జ్ఞానానికి ప్రతీక అని అన్నారు. బషీర్ మాట్లాడుతూ ఆరోగ్యం ఆత్మీయ విశ్వాసం, సంస్కృతి గౌరవం, అన్నీ మనకి ఉండాలి అని అన్నారు.ఈ సందరరేగా విజేతలకు బహుమతులు ప్రధానం చేసి ప్రోత్సహించారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో బాణాసంచా పేలి నలువురికి గాయాలు...



**బ్రహ్మంగారి మట్టం ఆగస్టు 29.పల్లె వెలుగు** బ్రహ్మంగారిమఠం మండలం రేకలగుంట పంచాయతీలోని బాగాది పల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలి గ్రామానికి చెందిన పాల కొండయ్య, జగదీష్, లోకేష్, దుక్కేష్ అని నలుగురికి గాయాలయ్యాయి... గాయపడిన వారిని 108 వాహనంలో బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు... పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## టి.ఎస్.జే.యూలో పలువురి చేరికలు



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్ యూజేఐ లో సభ్యత్వం తీసుకున్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు సంఘం లో చేరగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వం అందజేశారు.సభ్యత్వం తీసుకున్న వారిలో సీనియర్ జర్నలిస్ట్ తడక సుధాకర్ గౌడ్,క్యాతం మహేందర్,రాచర్ల సుధాకర్,సోద కుమారస్వామి తదితరులు వున్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచేది టి.ఎస్.జే.యూ అని హక్కుల సాధనా కోసం జర్నలిస్ట్ లు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపక రవి,బొచ్చు భూపాల్,బొల్లెపెల్లి జగన్,ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, జోడు ప్రదీప్,మారపల్లి చంద్ర మౌళి,దేవేందర్,దితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యువతి దారుణ హత్య



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** కాటారం మండలం మేడిపల్లి గ్రామ సమీపంలో కాటారం – భూపాలపల్లి జాతీయ రహదారి అటవీ ప్రాంతంలో యువతి కుల్లి పోయిన మ ృతదేహం కలకలం. చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణ ి(22) యువతిగా గుర్తింపు.ఘటన స్థలంలో ఆదార్ కార్డ్ లభ్యం.ఈనెల 6 న చిట్యాల పీఏస్ లో మిస్సింగ్ కేసు నమోదు.అటవీ ప్రాంతంలో మ ృతదేహం వద్ద పసుపు,కుంకుమా,నిమ్మకాయల ఆనవాళ్లు.క్షుద్రపూజలు చేసి యువతిని బలిచ్చారా అనే అనుమానలు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్న కాటారం పోలీసులు.

## ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– భూపాలపల్లి పరకాలకు వెళ్లే నూతన బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం ఉదయం భూపాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో భూపాలపల్లి – పరకాల వయా మొరంచపల్లి, ఎస్ యం కొత్తపల్లి, ఒడితల, గోపాలపురం, కాకర్లపల్లి, కొడవటంచ, లింగాల, రేగొండ సర్వీసును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బస్సులో భూపాలపల్లి బస్టాండ్ నుండి మొరంచపల్లి, ఎస్ఎం కొత్తపల్లి, ఒడితల, గోపాలపురం, కాకర్లపల్లి, కొడవటంచ వరకు సాధారణ పౌరుడిలా ప్రయాణికులతో కలిసి ప్రయాణం చేశారు. ఎస్.యం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎలగొండ సమ్మక్క తో బస్సులో ప్రయాణం చేస్తూ సరదాగా ముచ్చటించారు. ఒడితల గ్రామానికి బస్సు చేరుకోగా మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. బస్సు వద్ద గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టారు. గోపాలపురం, కాకర్లపల్లి, కొడవటంచ గ్రామాల్లో కూడా గ్రామస్తులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పారు. కాకర్లపల్లిలో వినాయకస్వామి మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ప్రయాణం అనంతరం ఎమ్మెల్యే కొడవటంచలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

## గణపతి రూపంలో గణపేశ్వరుడు

**పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ**



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గణపేశ్వరుడిని గణపతి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక చతుర్థి నవరాత్రుల్లో స్వామివారిని గణపతి రూపంలో అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ప్రజల ఆస్తులను ధ్వసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో గత 20 ఏండ్ల నుండి నిర్వహిస్తున్న వారాంతపు సంత ప్రాంతంలో "మా ఊరి సంత" పేరుతో నిర్మించిన కూరగాయల రేకుల షెడ్లు, మూత్రశాలలను గురువారం జేసీబీ సాయంతో కూల్చివేసే క్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడిన విషయం విధితమే. శు క్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గణపురం మండల కేంద్రానికి చేరుకొని కూల్చివేతలు చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అంగడి నిర్వహించుకునే ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు, అలాగే వారాంతపు సంతలో కూరగాయలు అమ్ముకునే వారికి సౌకర్యవంతంగా ఉండేలా షెడ్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తే, ఈ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన ఆస్తిని ఎటువంటి ముందస్తు నోటీసులు,పర్మిషన్ లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరైన పద్ధతి కాదని,ప్రజల ఆస్తిని కూల్చివేసిన వారి పై కేసులు నమోదు చేయాలని ఈ సందరరేగా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, ఐలోని రామచంద్ర రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి,గంజి జనయ, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి,మామిండ్ల సాంబయ్య,రాజిరెడ్డి,మల్లారెడ్డి,జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటుగౌడ్ ,వాజిద్ ,సింహాచలం ,కొమురయ్య,శ్రీనివాస్,యాకయ్య,రఘు,తదితరులు ఉన్నారు.



## జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు ప్రత్యేక ద ృష్టి

**పోలీస్ అధికారులకు ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలు**

**మహిళల భద్రత, సైబర్ నేరాలు, రాత్రి పహారా బలోపేతంపై కఠిన సూచనలు**



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం క్రైమ్ మీటింగ్ జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నేరాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు.పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులు,విచారణలో ఉన్న కేసుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షించి,వాటిని త్వరితగతిన పూర్తి చేసి కోర్టులకు పంపాలని ఆదేశించారు.ఈ సందరరేగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..ప్రజల విశ్వాసం పొందే విధంగా ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో,నిబద్ధతతో విధులు నిర్వహించాలి.మహిళల భద్రత,పిల్లల రక్షణ, అక్రమ రవాణా, మద్యనిషేధం ఉల్లంఘన, సైబర్ నేరాలు,గూండా కార్యకలాపాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్లు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేరాలు జరగకుండా ముందుగానే నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అదనంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా బలోపేతం చేయడం, ఇంటెలిజెన్స్ సేకరణ పెంచడం, కొత్తగా వెలుగులోకి వస్తున్న నేర ధోరణులను క్షణ?ంగా గమనించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## టి.ఎస్.జే.యూ రాష్ట జాయింట్ సెక్రటరీ గా తడుక సుధాకర్



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఎన్ యూ జే ఐ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా సినియర్ జర్నలిస్ట్ తడుక సుధాకర్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా సుధాకర్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిన అధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి, సహకరించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ ల కు క ృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ ల సమస్యల పై రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అహర్నిశలు క ృషి చేస్తానని అన్నారు.

## గణనాథునికి ఘనంగా కుంకుమ పూజలు.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు** శ్రీరాంపూర్ ప్రాంతం వాటర్ ట్యాంక్ ఏరియా 9వ వార్డులో శ్రీ శివ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథునికి భారీ సంఖ్యలో ఆ ప్రాంత మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ అర్చనలు చేశారు. ఈ సందరరేగా శు క్రవారం మహిళలు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం గణనాధునికి భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు చేయడం ఎంతో సంత ృప్తిగా ఉందన్నారు. గణనాధుని ఆశీస్సులతో దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## శ్రీ జి టి అర్ యమ్ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం:

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఇంద్రావతి**



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల పరిధిలోని ఎర్రగుంట్ల శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనం గా తెలుగు భాషా దినోత్సవం వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అభివ ృద్ధి చెందిన దేశాలన్నీ మాత ృభాషలో విద్యాబోధన చేస్తున్నారన్నారు.ఎన్ ఎస్ ఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు గేయాలతో అందరిని అలరించారు. కళాశాల ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు పున్నారావు తెలుగు భాష గొప్పతనం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఆధ్యాపేకతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఉనికి కోసమే వైసీపీ ఆరాటం

**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు**



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 29** ఉనికి కోసమే వైసిపి ఆరాట పడుతుందని టిడిపి సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్ పేర్కొన్నారు.ఆయన తన నివాసంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.వైసిపి నాయకులు టిడిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామాల అభివ ృద్ధిని చూసి ఓర్వలేక గ్రామాలలోకి వెళ్లి "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" నినాదంతో ప్రజలకు అసత్యలను ప్రచారం చేస్తున్నారన్నారు. వారు చెప్పే బూటపు నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం స ృష్టించిన విద్వాంస పాలనకు ప్రజలు విసిగి చెంది వారికి దిమ్మ తిరిగే విధంగా 11 సీట్లతో తీర్పు చెప్పారన్నారు.వారు మండలంలో రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.వారి పాలనలో పత్తి రైతులు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.రైతులు అనేక విధాలుగా నష్టపోయారని తెలిపారు. రైతులను ఇప్పుడు పొలాల దగ్గరికి వెళ్లి బూటకపు మాటలు మాట్లాడుతున్నారు.వారి పాలనలో పలకరించిన పాపన పోలేదన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.భయభ్రాంతులకు గురికాకుండా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు.వైసిపి ప్రభుత్వం డాక్టర్లు,మీడియా,దళితులు, మహిళలు,పూజారులపైన కూడా భౌతిక దాడులు చేశారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోట్ల రూపాయలతో మండలంలోని రోడ్లను అభివ ృద్ధి పరిచామని తెలిపారు.మినీ గోకులాలు నిర్మించి రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చామని తెలిపారు.అదేవిధంగా తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సు ఉచిత సిలిండర్లు..ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని, త్వరలోనే మిగిలిన హామీలను కూడా కచ్చితంగా నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా సంవత్సరాలుగా డీఎస్సీ కోసం ఎదురుచూసిన వ్యక్తులకు డీఎస్సీ ఇచ్చి ఎంతోమంది ఉపాధ్యాయులుగా కలల కన్నా వారి కళను నెరవేర్చామని అన్నారు.యువకుల పోలీసు ఉద్యోగాల కలన కూడా నెరవేర్చిన ఘనత కుటమి ప్రభుత్వాని దని ధీమా వ్యక్తం చేశారు.ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ఐదు సంవత్సరాల పాలనలో నిరుద్యోగ వ్యవస్థ ఏర్పడ్డానికి వైసీపీ కారణమని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు అక్రమ కేసులు,సామాన్యుల పైన దాడులు స ృష్టించి సాధారణ వ్యక్తి బహిరంగంగా మాట్లాడే స్వేఛ ేకూడా ఉండేది కాదు.ఏ ప్రభుత్వంలో ప్రజల స్వేఛగా ఉన్నారో ప్రజల గమనిస్తున్నారని వైసీపీ నాయకులు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రైతుల తమ పొలాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని రద్దు చేస్తూ రైతులకు స్వేచ్ఛ కల్పించిందని చెప్పారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమర్జనం..!

**– ఆట పాటలతో నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు...**

**– " జై భోలో గణేష్ మహారాజ్ కి జై " అంటూ నినాదాలతో కొనసాగిన గణేష్ నిమర్జన ర్యాలీ... – నిమర్జన కార్యక్రమంలో ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ ఏర్పాటు...**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం ఆగస్టు 29 :-** మండలంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు భక్తులతో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులు నేడు శుక్రవారం సాయంత్రం నిమర్జనానికి పయనమయ్యారు. గ్రామంలోని పూర వీదుల గుండా అశేష భక్తుల సమూహంలో "భోలో గణేష్ మహారాజ్" కు జై అంటూ నినాదాలతో డీజే పాటలు, బ్యాండు మాలాలతో గ్రామ ప్రజలు గణనాథులను నిమర్జనానికి తీసుకెళ్లడం జరిగింది. మండల పరిధిలో గల వివిధ గ్రామాలలో ప్రశాంతంగా గణేష్ నిమర్జనం ముగిసింది. మండల కేంద్రమైన పెద్దకడుబురు గ్రామంలో భక్తులు ప్రత్యేక డ్రెస్ కోడ్ ను ధరించి చూడ ముచ్చటగా ఒకరిని ఒకరు రంగులు జల్లుకుంటూ డ్యాన్సులు, కొళాటాలు వేస్తూ గ్రామ సమీపంలో గల స్థానిక ఎల్ఎల్సి పెద్ద కాలువలో గణనాథులను నిమర్జనం నిమిత్తం తీసుకెళ్లారు. ఎల్ ఎల్ సి కాలువలో గణేష్ నిమర్జనం ప్రశాంతంగా ముగిసింది. ఈ నిమర్జనం కార్యక్రమంలో ఎస్ ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు...



# భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి.





**- బిఆర్ఎస్ పార్టీ ములుగు ఇన్చార్జి బడే నాగజ్యోతి**

**- పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ. 50,000 వేలు పరిహారం ఇవ్వాలి**

**- తూముల వాగుకు మరియు జంపన్న వాగుకు ఇరువైపులా చిలుకల గుట్ట వరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలి**

**- ఇసుక మేటలు వేసిన పొలాలలో ప్రభుత్వమే ఇసుక మేటలను తొలగించాలి లేదా**

**రూ. లక్ష నష్టపరిహారం చెల్లించాలి**

**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, పల్లె వెలుగు న్యూస్:** భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే. నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని ఊరట్టం, కన్నెపల్లి, నార్లపూర్, గ్రామాలలోని నష్టపోయిన రైతులతో కలిసి ఆమె పంట పొలాలను సందర్శించారు. ఈ సందరరేగా బడే. నాగజ్యోతి మాట్లాడుతూ మేడారం ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్, గ్రామాలలో వందలాది ఎకరాల పంట నష్టం జరిగిందని అలాగే దాదాపు వందల ఎకరాల వ్యవసాయ భూములలో ఇసుక మేటలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు. అదేవిధంగా భారీ వర్షంతో పంట పొలాలలో ఇసుకమేటలు ద్వారా రైతులు నష్టపోతున్నారని వాటిని ప్రభుత్వమే తొలగించాలని ఆమె కోరారు. తూముల వాగుకు మరియు జంపన్న వాగుకు ఇరువైపులా చిలుకల గుట్ట వరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ జెడ్పిటిసి గ్రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ సర్పంచులు చిడం బాబురావు, గొంది శ్రీధర్, సిద్ధబోయిన చిన్నక్క, శివరాజ్, ఎటునాగారం మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జాడి బాబురావు, మాజీ ఎంపిటిసి సోలం వెంకన్న, గజ్జల్ల రాంబాబు, చిర్ర సంజీవరెడ్డి, నల్లముక్క లక్ష్మీ సమ్మయ్య, గొంది లోకమూర్తి, గోపాల్ పురం సతీష్, సంకె ప్రణయ్, కోరం సమ్మక్క, మాదరి కేశవరావు, రాజిరెడ్డి, బెండల నరసయ్య, కేశవరావు నీలం రాములు, సాగర్, రోహిత్, కిషోర్, ఇరుప చంద్రశేఖర్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తుంది :ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా,శారీరక ద ృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు.యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండల కేంద్రాలలో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు క ృషి చేస్తామని తెలిపారు.క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందరరేగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, విద్యాశాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎల్ జైపాల్, క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగంగానే కూల్చివేత, అభివృద్ధిని అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకు తగదు

**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం చెరువు కట్ట పై టూరిజం హబ్ ఏర్పాటులో భాగంగా రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుంది.కట్టకు రిటర్నింగ్ వాల్ మరియు రోడ్డు వేయడం జరుగుతుంది.తొలగించిన సంత స్థలంలో ఒక ఎకరం ప్లేస్ లో సీసీ రోడ్డు వేసి టాయిలెట్స్ వెనుకకు జరిపి కట్టి అదే ప్లేస్ లోసంత నిర్వహణ మరియు బతుకమ్మ ఆడుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కూల్చివేతకు ఐబీ అధికారుల పర్మిషన్ తీసుకొని అధికారులే దగ్గరుండి కూల్చి వేయడం జరిగింది. దానిని బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోకుండా గౌరవ ఎమ్మెల్యే ని బదనం చేస్తున్నారు.బిఆర్ఎస్ నాయకులకు ఇన్ని రోజులు గుర్తుకు రాలేదా మా ఊరి సంత ఏ రోజైనా దానిలో సంత నిర్వహించారా. సొంత జరిగితే రోడ్డుమీనే జరుగుతుంది 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మా ఊరి సంతలో ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను గాని ప్రజా ప్రతినిధులను గాని అడిగిన పాపాన పోలేదు వేసిన తాళం



వేసినట్టే ఉండేదని కాంగ్రెస్ పార్టీ మండల పక్షాన మీకు తెలియజేయడం జరుగుతుంది.భూపాలపల్లి శాసనసభ్యులుగా ఎన్నికై 20 నెలల కాలంలో ఘనపురం చెరువు కట్టకు సిసి రోడ్డు,ఘనపేశ్వరాలయం కు సిసి రోడ్డు అదే విధంగా 100 ఫీట్ల రోడ్డు మంజూరు చేయించుకొని వచ్చి గణపురం మండలం,భూపాలపల్లి ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచిన మా నాయకుడిని చూసి కళ్ళు కుట్టి ప్రజల ఆస్తిని ధ్వంసం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు చౌకబారు మాటలు మాట్లాడుతున్నారు.అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారు.రానున్న స్థానికైనా ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారని,తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య,మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్,మండల కోఆప్షన్ సభ్యులు ఎమ్డికో చోటేమియా,మాజీ సర్పంచ్ నారగని దేవేందర్,మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి క ృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల వెంకటేష్,వార్డు మెంబర్లు గండ్రం ఓదాకర్,మామిళ్ల మల్లేష్,ఎస్ కే జానీ,ఎస్ కే సైదులు,దేవేందర్ రావు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నష్టం

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

## బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

## మోసర్లకుంట గండిని పరిశీలించిన నాయకులు



**భూపాలపల్లి ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి:** సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓసి త్రీ ద్వారా మునర్లకుంటకు భారీగా వరద నీరు చేరి గండి పడిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా గణపురం మండలంలోని నగరంపల్లి మోసర్లకుంటకు గండిపడి పంట పొలాలు వరదలకు దెబ్బతిన్న ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కుంట కింద 20 ఎకరాల భూమి నీట మునిగి ఇసుక మేటలు వేశాయని దీంతో తీవ్రంగా నష్టపోయారని సింగరేణి సంస్థ కూడా బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఈడ బోయిన సంతోష్, సీనియర్ నాయకులు ఈడబోయిన గట్టయ్య, జాలి గపు రవి, కోడాద ధనంజయ, దెబ్బేట,రమేష్, రైతులు శ్రీనివాస్ ఎల్లయ్య, రమేష్ ,పొనూర్ తదితరులు పాల్గొన్నారు.



# వందేభారత్ రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**సికింద్రాబాద్-తిరుపతి సహ ఏడు మార్గాల్లో నడిచే..**

**వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్య పెంచాలని నిర?యం**

**16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లకు..**

**8 కోచ్‌ల వందేభారత్ రైలు 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 29 పల్లె వెలుగు దినపత్రిక:** వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కేంద్ర ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా 2019 ఫిబ్రవరి 15న అందుబాటులోకి తెచ్చిన ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో రైల్వే శాఖ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. వందే భారత్ రైళ్ల లో కోచ్ ల సంఖ్య పెంచాలని నిర?యం తీసుకున్నది ప్రస్తుతం ఉన్న 16 కోచ్ ల ను 20 పెంచింది ఎనిమిది కోచ్ కలిగిన వందే భారత్ రైళ్లను 16 కోచ్ ల కు అప్గ్రేడ్ చేసింది. సెమీ హై స్పీడ్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ కలిగిన రైళ్ల భారతీయ రైల్వే శాఖ నిర్వహిస్తుంది. 97 కోట్ల రూపాయలతో మొట్టమొదటిసారిగా 18 నెలల కాలంలో ఈ వందే భారత రైలును అత్యంత విలాసవంతంగా తయారు చేశారు. సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ లో ఇకపై 20 కోచ్‌లు

# నాగర్ కర్నూల్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఏడుగురికి జైలు,జరిమానా

**నాగర్ కర్నూల్ , ఆగస్టు 29 (పల్లె వెలుగు దినపత్రిక** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురు వ్యక్తులపై నాగర్ కర్నూల్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు.గత వారం రోజులుగా జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై శిక్షలు విధిస్తూ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ ృతి దూత తీర్పు ఇచ్చారుతనిఖీల్లో అరెస్టైన కుప్పె భగవంత్ (జమిస్తాపూర్)కు 5 రోజుల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించారు. మిగిలిన ఆరుగురు వ్యక్తులబి



బంగారయ్య (తుమ్మల సుగూరు)
కాకునూరి మహేష్ (కార్వాంగ)
చెన్న స్వామి (గౌరారం)
ఊరే చెన్నయ్య (దేశీ ఇటిక్యాల)
గుంటి సురేష్ (తుడుకుర్తి)
రాఘవేందర్ (నాగర్ కర్నూల్)

ఈవారందరికీ ఒక్కరోజు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ1,000 జరిమానా విధించారు నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదుటీట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజల భద్రత కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు

# ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి..

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేయూత..

**ఈరోజు మాడుగుల మండలం - కలకొండ గ్రామంలో పర్యటించిన...**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు%a**

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు..**



**మాడుగుల ఆగస్టు29పల్లెవెలుగు దినపత్రిక** గ్రామానికి చెందిన తాండ్ర చెన్నయ్య ఆర్థిక ఇబ్బందులతో ఉండటానికి ఇల్లు కూడా లేని పరిస్థితికి తోడు అనారోగ్యంతో ఉన్న భార్య,కొడుకుల దీనపరిస్థితి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు,వారి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇస్తూ..వీలైనంత త్వరగా నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వారి ఇంటి నిర్మాణం పూర్తి చేస్తానని భరోసానివ్వడం జరిగింది..ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...కష్టాల్లో ఉన్న తాండ్ర చెన్నయ్యకు ఇంటి నిర్మాణానికి హామీ ఇచ్చి,వారి ఇబ్బందులను తొలగించేందుకు అండగా నిలిస్తున్న సుంకిరెడ్డి గారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.. **అదే విధంగా** గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి గారు,విద్యార్థుల విజ్ఞప్తి మేరకు వారి సమస్యలను పరిష్కరించేందుకు క ృషి చేస్తానని తెలియజేశారు.. **ఈ కార్యక్రమంలో...** కొండల్ ,తాండ్ర విష్ణు నాగిళ్ల మాసయ్య,జిల్లెల శ్రీశైలం ,మేకల ఈశ్వర్,తాండ్ర చెన్నయ్య,ఉదుతల యాదయ్య,అందెకార్ ఈశ్వర్,%వీణ% అమీన్,జమీర్,రెడ్డిమోని రాములు,పెండెం వెంకటయ్య,పులి శ్రీశైలం,అందెకార్ నాగేష్, పసునూరి అమ ృతమ్మ,ఈశ్వరి బాయి, చింతపల్లి జంగయ్య,పల్లె వెంకటేష్,

# గుండాల గుండంలో భక్తుల స్నానాలకు మోక్షం ఎప్పుడు



**వెల్దండ ఆగస్టు 29 పల్లె వెలుగు దినపత్రిక** శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవస్థానం గుండాలలో ఇటీవల మహాశివరాత్రి రోజు జరిగిన దురిఘటనలో ఒక బాలుడు మ ృతి చెందడం జరిగింది. ఆ బాలుని వెలికి తీయడం కోసం రెండు రోజులు గుండంలో నీళ్లు మొత్తం ఖాళీ చేసి తీయడం జరిగింది ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంబా రామలింగేశ్వర స్వామి సన్నిధిలోని గుండము సముద్రాన్ని తలపించేలా ఉన్నది అయినా గాని భక్తుల స్నానాలు నోచుకోవడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని గుండంలో భక్తులను స్నానాలు చేయడానికి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా గుండాల గ్రామ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్ము ఆంజనేయులు డిమాండ్ చేస్తున్నారు

# బాబురెడ్డి నగర్‌లో ఘనంగా కుంకుమ పూజలు



**పల్లె వెలుగు దినపత్రిక .:** నాగారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో బాబు రెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందరరేగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. వినాయక చవితి సందరరేగా కుంకుమ పూజ చేయడం ద్వారా కుటుంబంలో ఐశ్వర్యం, సుఖశాంతులు నెలకొంటాయని విశ్వాసం ఉంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో స్నేహసంబంధాలు, ఐక్యత పెంపొందిస్తాయి. ప్రతీ ఏటా మరింత ఉత్సాహంగా జరగాలని మా ఆకాంక్ష అని తెలిపారు. కాలనీ మహిళలు అందరూ కలిసి మంత్రోచ్చారణల మధ్య వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాన్ని పంచుకున్నారు.

# ఘనంగా జాతీయ క్రీడోత్సవ వేడుకలు

### - ఇండియా కబడ్డీ జట్టు క్యాంపు కి ఎంపికైన నందిని

### - అభినందించిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తదితరులు

కల్వకుర్తి ఆగస్టు 29( పల్లె వెలుగు దినపత్రిక) ఒక మారుమూల ప్రాంతం పదర గ్రామం నుండి ఇండియా కబడ్డీ అండర్ 18 ఉమెన్స్ టీం క్యాంపుకు ఎంపికైన బండి నందినిని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ ఘనంగా సన్మానించారు. చిన్నతనం నుండి తనకు కబడి ఆటపై ఉన్న మక్కువతో కబడ్డీ ఆటను మొదలుపెట్టి ఆటలో మెలికలు నేర్చుకోవడం కబడ్డీ అసోసియేషన్ ప్రోత్సాహంతో నందిని రాష్ట్ర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈరోజు ఇండియా కబడ్డీ జట్టు క్యాంపుకు ఎన్నికైనదని ఈ క్యాంపు ఢిల్లీలోని సోనీ పత్ లో జరుగుతున్న ఇండియా క్యాంపులో శిక్షణ తీసుకుంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ లు తెలిపారు .ఇండియా క్యాంపుకు ఎంపికైన నందిని కి తెలంగాణ రాష్ట్ర కబడి అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశం, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి ,ఇండియా మాజీ కోచ్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్ సహకారము ఎప్పటికీ మర్చిపోలేనటువంటిది ఈరోజు హైదరాబాదు నుండి ఢిల్లీకి ఫ్లైట్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి తన సొంత డబ్బులతో పంపించినారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేష్, మోహన్లాల్ డాక్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ఉర్కొండ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం** హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా శు క్ర వారం రోజు భారత జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నవభారతి అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఉరుకొండ మండల కేంద్రంలోని క్రీడాకారుల మధ్య మేజర్ ధ్యాన్చంద్ గారి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళి అర్పించడం జరిగింది. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులందరికీ క్రీడా కార్యక్రమాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించే విధంగా మండల కేంద్రంలోని క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం కన్నేపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి ఎందుకు ఇవ్వడం లేదు.మండల ప్రజలు

### ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు,నాయకులు

### కొంతమందికి ముగ్గు పోసి ప్రొసీడింగ్ లు ఇచ్చారు.

### మరికొంతమంది ఇప్పటివరకు ప్రొసీడింగ్ లు లేవు???

### ముడుపులు కొట్టు ఇందిరమ్మ ఇల్లు పట్టు..?

### మిడ్జిల్ ఎంపీడీవో గీతాంజలి పై చర్యలు తీసుకోవాలి.మండల ప్రజలు

జడ్చర్ల ఆగస్టు 29, పల్లె వెలుగు దినపత్రిక మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం లోనీ మండల మొత్తం ఇందిరమ్మ ఇండ్లు మొదటి జాబితా వెలువడింది. మండలంలో ఇప్పటివరకు కొంతమందికే ముగ్గులు వేయడం జరిగింది. ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరిగింది. మండల మొత్తం మీద వచ్చిన మొదటి విడత వారికి ఇప్పటివరకు ఎందుకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ఇవ్వలేదు??? ఇందులో కొంతమందికి ఇచ్చి, కొంతమందికి ముగ్గులు వేయడం జరిగింది.మిగతా వారి పరిస్థితి ఏంటో తెలియని స్థితి,వీరికి అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముగ్గు పోయడం కాదు కదా కనీసం మొఖం కూడా చూపించడం లేదు.ఇందిరమ్మ ఇల్లు కావాలా.. వద్దా..!? ఏంటి మీ సోది... అసలే ఇది ఫైనల్ లిస్టు... కమిటీ మేమే జిల్లా అధికారికి మా మాటే శాసనం...?.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రధాన పార్టీకి చెందిన కొందరు నాయకుల వ్యవహార శైలి అదోలా వ్యవహరించడం సరికాదని.. పేద, బడుగు, బలహీన వర్గాలను గుర్తించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అధికారులు కొంతమేర లిస్టు రెడీ చేస్తే దానికి విరుద్ధంగా మండలంలో నాయకులమని చెప్పుకునే కొందరు ఇదే అదనుగా భావించి పార్టీ కార్యకర్తలు మొదలుకొని ఎగువ మధ్యతరగతి ఉన్నత స్థాయిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళను కట్టబెడతామని ముడుపులు తీసుకుంటున్నట్టు విశ్వసినీయ సమాచారం.?కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందని ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు అవుతాయని భావిస్తూ ఎదురుచూస్తున్న సామాన్య, పేద ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్న కొందరు అదే పార్టీకి చెందిన కొందరు నాయకులు.నీకు కొన్ని ఇల్లులు నాకు కొన్ని ఇల్లులు అతనికి కొన్ని ఇంకొకరికి కొన్ని అని వాటాలేసుకుంటూ



పంచుకుంటున్న కొందరు నాయకులు అని వాపోతున్న ఇల్లు రాణి బాధితులు. ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో దందా మొదలు పెట్టిన ఓ పార్టీకి చెందిన మండల నాయకులు అని విశ్వసనీయ సమాచారం...ఇష్టం వచ్చినట్టు లిస్టులో పేర్లు మార్చి తమకు ఎవరు ముడుపులు చెల్లిస్తే వారికే ప్రాధాన్యత ఇస్తున్నట్టు వినికిడి.?జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జోక్యం చేసుకొని నిరుపేదలకు మాత్రమే ముందు ఇల్లు వచ్చేలా చేయాలని మొత్తం మిడ్జిల్ మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజాపాలన అంటే ఇదేనా?? నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి వంటశాల, సామాగ్రి నిలువ చేశారు ప్రదేశం, భోజనశాల, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ "మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి" అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్, మండల విద్యాధికారి కృష?మూర్తి, ఫుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎ. పి. ఎం. బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జోన్ అడిషనల్ డిసిపి.

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.ఐ. శ్రీనాథ్.



శామీర్ పేట్, ఆగస్టు 29 (పల్లె వెలుగు) ప్రతినిధి మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలంలోని తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో గల విరించి టెక్నాలజీస్ సంస్థవారు ఏర్పాటు చేసినటువంటి అన్నధాన కార్యక్రమానికి మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ కె పైరుషోత్తం.శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్, ముఖ్య అతిథులు గా విచ్చేసి గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన అనంతరం అన్నదానం లొ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విరించి సి.ఈ.ఓ శివాజీ, సి.టి.ఓ రాజేష్ పుట్ట, సి.ఓ.ఓ. శశికాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ గౌడ్, హెచ్.ఆర్. మౌనిక మరియు సంస్థ ఉద్యోగస్థులు గ్రామస్థులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలయ్యారు.

## ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి.

### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీక ృష? అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి (కాకా) ట్రస్ట్ తరపున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

### జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి.

మేడ్చల్ ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి బబికాంత్ మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల చెందిన రగిరి బాలనర్సింహ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.42,500/- ల మంజూరు అయిన చెక్కును లబ్ధిదారునికి అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్,పొన్నాల మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్ .

ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఎవరైన అనారోగ్యం బారిన పడితే ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ చేతుల మీదుగా పిహెచ్ సి సెంటర్లో గర్భిణీలకు కుర్చీల పంపిణీ.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి స్వర్గీయ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి స్మారకార్థం యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సెక్రటరీ తోకల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ సెంటర్లో కాకా బాటలో కొనసాగుతున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీక ృష? చేతుల మీదుగా గర్భిణీల కోసం కుర్చీల పంపిణీ కార్యక్రమం నిర్వహించడ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డాక్టర్స్, స్టాఫ్ నర్సులు,నస్పూర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి.

**- అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి.**

**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.**

**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 29 ( పల్లె వెలుగు ) జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరగనున్న మేడారం మహా జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం సాయంత్రం రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం లోని ఐ టి డి ఏ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి పూజారులు, వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ రీ డెవలప్ మెంట్ ప్లాన్ ను ఆర్కియాలజిస్ట్, వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనులు ఏ ఏ దశలో ఉన్నయోవివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మేడారం శాశ్వత అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఫలితంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర లోపు మొదటి విడత పనులను పూర్తి చేయాలని అన్నారు. గద్దల ప్రాంగణం విస్తీరణ గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల స్థలం మార్పులు క్యూ లైన్ ల విస్తరణ నూతన మీడియా పాయింట్ భవనం ముఖ్యమంత్రి అతిథి భవనం పూజారుల వసతి భవనం తదితర నిర్మాణాల కు త్వరిత గతిన టెండర్లు పూర్తి చేయాలన్నారు. భక్తులకు సులువైన దర్శనం కలిగే విధంగా గద్దలను వరుస క్రమంలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వందల సంవత్సరాల నిలిచేలా గిరిజన దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలనీ, అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హనుమంత్ రావుకి కౌకూర్ ప్రజల కృతజ్ఞతలు



మేడ్చల్ ఆగస్టు 29 పల్లె వెలుగు ప్రతినిధి బబికాంత్ కౌకూర్, ఆగష్టు 29 నిరరేయవార్త జిల్లా ప్రతినిధి: గత నాలుగు సంవత్సరాలుగా కౌకూర్ ప్రాంత ప్రజల కోసం వినాయకుని నిమజ్జనానికి ప్రత్యేకంగా వాటర్ పౌండ్‌ను ఏర్పాటు చేయించిన మైనంపల్లి హనుమంత్ రావుకు కౌకూర్ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందరరేగా అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామాజిక సేవాకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ మైనంపల్లి హనుమంత్ రావు కృషిని కొనియాడారు. **అభివృద్ధికి కృషి:** అల్వాల్ జీహెచ్‌ఎంసీ సర్కిల్‌లోని మచ్చ బొల్లారం డివిజన్, కంటోన్మెంట్ ప్రాంతాలకు కూడా ఉపయోగపడే విధంగా కౌకూర్ బస్టాప్ ఎదుట ఉన్న ప్రదేశంలో వాటర్ పౌండ్ ఏర్పాటుకు మైనంపల్లి హనుమంత్ రావు చేసిన కృషి ప్రధాన కారణమని మల్లికార్జున్ తెలిపారు. ఈ ప్రదేశంలో గతంలో గుంతలు ఉండేవని, ప్రతి గురువారం కూరగాయల మార్కెట్ వేసుకునే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉండేదని ఆయన గుర్తు చేశారు. ఆర్మీ సైన్యం ఈ స్థలాన్ని అభివృద్ధి చేయడానికి అనుమతి ఇవ్వకపోవడంతో సమస్య మరింత పెరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని మైనంపల్లి హనుమంత్ రావుకు తెలియజేయగానే, సాంకేతికంగా ఆలోచించి వాటర్ పౌండ్‌ను ఏర్పాటు చేశారని మల్లికార్జున్ తెలిపారు. దీంతో కౌకూర్ పరిసరాల్లోని 31 కాలనీల ప్రజలు ప్రతి ఏడాది కలుషితం లేని నీటిలో గణేష్ నిమజ్జనం చేసుకునే అవకాశం లభిస్తోందని పేర్కొన్నారు. నిమజ్జనం అనంతరం కూడా ఈ ప్రదేశం వారానికోసారి జరిగే కూరగాయల మార్కెట్‌కు, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా మారి ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ వాటర్ పౌండ్ ఏర్పాటులో సహకరించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్, డిఈ మహేష్‌లకు కూడా కౌకూర్ ప్రజలు రుణపడి ఉంటారని మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శివరాజ్, మనిషి, కిషోర్, శ్రీనివాస్ జీహెచ్‌ఎంసీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# పరిశ్రమల్లో భద్రతా చర్యలను పటిష్టం చేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైఎస్ఆర్ కడప జిల్లాచీఫ్ బ్యూరో,ఆగస్టు 29 పల్లె వెలుగు :పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని... జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిమాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల లోపలే కాకుండా పరిశ్రమల చుట్టుపక్కల ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఆన్ సైట్ కాకుండా ఆఫ్ సైట్ లో అలారం సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీ లో పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందులో భాగంగా.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రత చర్యలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రతఎమర్జెన్సీ కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ఆయా కంపెనీల అధికారులు.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, ఫైర్ శాఖల అధికారులు సమన్వయంతో.. తరచుగా మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. పరిశ్రమల్లో తరచూ తనిఖీలను చేసి నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ చిన్నారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఏపీఎస్ పిడీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పిసిఎల్, ఫైర్ శాఖ, సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం.

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య.




మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా క్రీడా యువజన సేవల అధికారి హనుమంత రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ.... జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు, ఒలంపిక్ స్వర? విజేత, హాకీ మాంత్రికుడు గా పేరుపొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ కలబడుతుందని, ఆరోగ్యం పెంపొందుతుందని, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, యువత క్రీడల వైపు మరింతగా అడుగులు వేయాలని అన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ సూార్తిగా యువత క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు దుర్గాప్రసాద్, పురుషోత్తమ్ నాయక్, జనార్ధన్, సంతోష్, సత్యనారాయణమూర్తి, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రామచందర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సుదాకర్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊదరి చంద్రమోహన్, ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి ఎం.డి. యాకూబ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్ రిఫార్మ్ సర్వేలో పాల్గొనండి

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు జిల్లాలోని సంబంధిత శాఖలు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లా స్థాయి ఔట్ రీచ్ వర్క్ షాప్ నిర్వహించారు**



వైఎస్ఆర్ కడప జిల్లాచీఫ్ బ్యూరో,ఆగస్టు 29: పల్లె వెలుగు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బిజినెస్ రిఫార్మ్ సర్వేలో జిల్లాలోనీ సంబంధిత శాఖల నుండి సేవలు అందుకున్న ప్రతినిధులు సర్వేలో పాల్గొనేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి ఔట్ రీచ్ వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా సేవలు అందుకున్న ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బిజినెస్ రీఫామ్స్ సర్వేలో ఫాస్ట్ విధానంలో పాల్గొనేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అందించిన అప్రూవల్, సర్టిఫికెట్స్, సేవలపైన ఈ సర్వే ఉంటుందన్నారు. రాబోవు రెండు వారాల లోపల డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ఫోన్ కాల్స్ ద్వారా ఈ సర్వే చేపట్టనుందని తెలిపారు. సేవలు అందుకున్న ప్రతినిధులు తమ పాజిటివ్ ఫీడ్బ్యాక్లను అందజేసే విధంగా సంబంధిత శాఖలు వారికి అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు సేవలందించిన ప్రతినిధులతో వాట్సఅప్ గ్రూపుల ద్వారా, ఫోన్ కాల్స్ చేసి బిజినెస్ రిఫార్ము సర్వే పై ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రీ కన్సల్టెంట్ అసిస్టెంట్ మేనేజర్ రవితేజ, పరిశ్రమల శాఖ అధికారులు, పొల్యూషన్ బోర్డ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను కలిసిన తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య (టీబీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్ లు.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 29, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంట పొలాలను సందర్శించడానికి విచ్చేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి కృష? కు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించడం జరిగిందని తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు పైడిపల్లి సాయికుమార్ గౌడ్, జాగిరి రాజశేఖర్ లు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ....... పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, మంచిర్యాల జిల్లాలో మరీ ఎక్కువగా ఉన్నాయని, జిల్లాలో అకాల వర్షాల కారణంగా పంట పొలాలు నిండా మునిగాయని రైతులకు ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉండి, నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పట్ల ఎంపీ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి పేద విద్యార్థులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని పార్లమెంట్ సభ్యులు వంశీ ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కే తిరుపతి, లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

# విధి విసిరే చివరి అస్త్రం అంటే..?

మంత్రాలయం ఆగష్టు29 ( పల్లె వెలుగు ప్రతినిధి) జీవితంలో ఎదుర్కొనే చివరి, అత్యంత మనస్సు నెమ్మదిగా క్షీణించడం అనేది ఒక సార్వత్రిక సత్యం. దీన్ని ఎవరూ ఆపలేరు, తప్పించుకోలేరు. అందుకే దీన్ని "విధి విసిరే చివరి అస్త్రం"గా చిత్రిస్తారు ఇది అనివార్యమైనది.

**వృద్ధాప్యం యొక్క ప్రభావాలు :** శారీరక ప్రభావాలు : శక్తి క్షీణత : శరీరంలో శక్తి తగ్గుతుంది. సామాన్య పనులు చేయడంలో కూడా అలసట ఏర్పడుతుంది. ఇంద్రియాల తీవ్రతలో తగ్గుదల : దృష్టి మందగించడం, వినికిడి తగ్గడం, రుచి, వాసన మరియు స్పర్శల్లో కూడా మార్పు వస్తుంది.

ఎముకల బలహీనత : ఎముకలు పెళుసుగా మారి, సులభంగా విరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కీళ్ళ నొప్పులు సామాన్యం. రోగనిరోధక శక్తి తగ్గడం : శరీరం రోగాలతో పోరాడే సామర్థ్యం తగ్గుతుంది, అందువల్ల సన్నిపాతాలు ఎక్కువగా వస్తాయి. జీర?క్రియ మందగించడం : జీర?క్రియ నెమ్మదిగా పనిచేస్తుంది, నిద్ర ధర్మాలు మారతాయి. మానసిక మరియు అభిజ్ఞా ప్రభావాలు : జ్ఞాపకశక్తిలో మార్పు : సల్ప కాలంలో జరిగిన సంఘటనలు, పేర్లు మరచిపోవడం ప్రారంభమవుతుంది. అయితే, పాత జ్ఞాపకాలు స్పష్టంగా నిలిచి ఉండవచ్చు. నేర్చుకోవడంలో ఇబ్బంది : కొత్త విషయాలు నేర్చుకోవడం, అర్థం చేసుకోవడం కష్టతరమవుతుంది. నిర?యాలు తీసుకోవడంలో సవాళ్లు : సంక్లిష్టమైన నిర?యాలు తీసుకోవడంలో కష్టమౌతుంది. కొందరికి డిమెన్షియా లాంటి తీవ్రమైన సమస్యలు ఎదుర అవుతాయి. భావోద్వేగ మార్పులు : కొందరు ఎక్కువ భావోద్వేగాలతో ప్రతిస్పందించ వచ్చు, మరికొందరు భావశూన్యతకు గురవుతారు. సామాజిక మరియు భావనాత్మక ప్రభావం .సామాజికంగా ఏకాకి కావడం :జీవితం చివరి దశలో ఉన్నట్లు తెలిసి, మరణం గురించి ఆలోచించడం, భయపడడం సహజం. ఆధ్యాత్మికతలో పెరుగుదల : చాలా మంది వృద్ధులు జీవిత అర్థాన్ని వెతుక్కుంటూ ఆధ్యాత్మికత వైపు మళ్ళుతారు. ముగింపు : విధి విసిరే చివరి అస్త్రం వృద్ధాప్యం" అనేది జీవిత చక్రంలోని అనివార్యమైన, కఠినమైన సత్యాన్ని సూచిస్తుంది. అయితే, ఇది పూర్తిగా నిరుత్సాహ పరిచే దశ కాదని గమనించాలి. వృద్ధాప్యం అనేది జీవితంలోని మరొక అధ్యాయం, తుది కాదు. ఈ దశలో జ్ఞానం, అనుభవం, ఓర్పు మరియు జీవితాన్ని చూసే దృష్టికోణంలో గొప్పతనం ఉంటుంది. సరైన ఆరోగ్య సంరక్షణ, కుటుంబ మద్దతు మరియు సకరాత్మక దృక్పథంతో, వృద్ధాప్యాన్ని గౌరవంగా మరియు సంతోషంగా ఎదుర్కోవచ్చు. ఇది ఒక సవాలు కావచ్చు, కానీ జీవితానికి అర్థాన్ని మరియు లక్ష్యాన్ని అందించే ఒక అవసరమైన ప్రయాణంలోని భాగం

### శ్రీకృష్ణుడు ద్వారకను ఏలింది నిజమేనా....?

### క్రీస్తు పూర్వం 3012లో మరణం అని నాసా నిర్ధారణ.

మంత్రాలయం ఆగష్టు29 పల్లె వెలుగు (ప్రతినిధి) ద్వాపరయుగంలో ధరణీపాలకుడు శ్రీకృష?డని హిందువుల విశ్వాసం. చెరసాలలో పుట్టిన గోపాలుడు గోకులంలో పెరిగి, బృందావనిలో రాసలీలలు ఆడారని వారి నమ్మకం. ద్వారక రాజధానిలో ఆయన అష్టభార్యలతో పరిపాలన సాగించారని పురాణాలు పేర్కొంటున్నాయి. ఇదంతా కల్పితగాథ అని నాస్థికుల వాదన, ఆస్థికులు మాత్రం ఇది నిజమేనని నమ్ముతారు. ఇదే విషయమై ఎంతో కాలంగా వాద, ప్రతివాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయట. అయితే ద్వారకలోని అవశేషాలు మాత్రం శ్రీకృష?డి అస్థిత్వాన్ని నిరూపిస్తూ ఉన్నాయి. ద్వాపర యుగంలో ఆయన ఈ భూమిమీద పరిపాలన సాగించారన్నది వాస్తవమని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తాజాగా ప్రకటించింది. క్రీస్తు పూర్వం 3012 ఫిబ్రవరి 17వ తేదీన శ్రీకృష?డు తనువు చాలించారని లెక్కగట్టింది. ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఖగోళశాస్త్రం ఆధారంగా ఈ లెక్కలు వేసినట్లు నాసా వెల్లడించింది. శ్రీకృష్ణుడు అదృశ్యమైన రోజున నవగ్రాహాలు, మేషరాశి ఒక రేఖపై నిలిచాయని కూడా పేర్కొంది. ప్రపంచవ్యాత్పంగా శ్రీకృష్ణుడు నిర్యాణం ప్రశ్నార్థకంగానే మిగిలి పోయింది..?

# గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం





- జిల్లాలో234 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు
- ప్రతి మహిళా మహిళా సంఘాల్లో చేరాలి.
- ప్రతి మహిళకు అన్నగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (పల్లె వెలుగు గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల పనులు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరిఅనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు, 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, వెంకటాపూర్ మండలం జవహర్ గ్రామంలోని మాడల్ పాఠశాలలో 4.5 లక్షల రూపాయలతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, 12 లక్షల రూపాయలతో చేపట్టనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను, గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 45 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు, దుంపిల్ల గూడెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన, పస్రా గ్రామం లో 55 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు %డ% కాలువలను, పస్రా గ్రామం లో ఓల్డ్ బోర్డ్రాయ్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలనునిర్వహించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించారు. మహిళా సంఘాలలో సభ్యురాలు అయిన మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేస్తున్నదని, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని మంత్రి వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని ఆమెతెలిపారు. ఈ సంధర్భముగా చేయూత పెన్షన్ల పంపిణీ పోస్టల్ ద్వారా చేయుటకు (ఫేసియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ ఆప్ తీసుకరావడం జరిగిందని, మండలాలకు సంబంధించిన గ్రామ పంచాయితీలలో పోస్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల కి శంసుంగ్ ఆండ్రాయిడ్ మొబైల్స్ మంత్రి సీతక్క పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సుగాలి ప్రీతికి న్యాయం చేసిందెవరు..?

మంత్రాలయం ఆగష్టు29 పల్లె వెలుగు (ప్రతినిధి) గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో జరిగిన పదో తరగతి విద్యార్థి సుగాలి ప్రీతి మరణం. రాష్ట్రంలో మరోసారి రాజకీయ వేడిని రగిలిస్తోంది. టీడీపీ హయాంలో జరిగిన కేసును వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం సీబీఐకి అప్పగించి, ప్రీతి కుటుంబానికి 5ఎకరాల పొలం, కర్నూలులో 5సెంట్ల ఇంటి స్థలంతో పాటు సుగాలి ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. అయితే ఎన్నికల సమయంలో సుగాలి ప్రీతి అంశాన్ని భుజానికి ఎత్తుకున్న పవన్. అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా న్యాయం చేయలేదంటూ సుగాలిప్రీతి తల్లి ఆందోళనకు దిగారు. ఎనిమిదేళ్లయినా తన కుమార్తె చావుకు న్యాయం దక్కలేదు అంటూ మృతురాలి తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుండగా. జనసేనపార్టీ ఎమ్మెల్యేలు మాత్రం తమవల్లే సుగాలి ప్రీతికేసు హైలైట్ అయ్యిందని, ఆకుటుంబానికి న్యాయం జరిగిందని చెప్పుకుంటు ఉండంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అసలు సుగాలిప్రీతి కేసులో వాస్తవాలను పరిశీలిద్దాం. కర్నూలు శివారులోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్లో పదో తరగతి చదువుతున్న సుగాలి ప్రీతి 2017 ఆగస్టు 19 తేదీన అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. సుగాలి ప్రీతి మరణానికి కొద్దిరోజుల ముందు తన తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ వల్లపురెడ్డి జనార్దన్ రెడ్డి కుమారులు హర్షవర్ధన్ రెడ్డి, దివాకర్ రెడ్డి రాత్రి సమయంలో హాస్టల్లో తమను వేధిస్తున్నారని చెప్పనట్లుగా తల్లిదండ్రులు వెల్లడించారు. తనకుమార్తె మృతదేహంపై చేతులు, కాళ్లపై గాయాలున్నాయని, ఇది సహజమరణం కాదని, ప్రీతిని లైంగికంగా దాడి చేసి హత్యచేసి ఆత్మహత్యగా నాటకమాడారు ప్రీతి తల్లి ఆరోపించింది. తమ కుమార్తె ఉరివేసుకుని చనిపోలేదని, స్కూల్ యజమాని కొడుకులు లైంగిక దాడిచేసి చంపేశారని ప్రీతి తల్లిదండ్రులు సుగాలి పార్వతిదేవి, రాజు నాయక్ న్యాయపోరాటానికి దిగారు.

కొద్దిరోజులకే నిందితులకు బెయిల్. సుగాలి ప్రీతి అంశం రాష్ట్ర వ్యాప్తంగా వేడెక్కడంతో స్కూల్ కరస్పాండెంట్,ఆయన కుమారులను పోలీసులు అరెస్ట్ చేశారు. కొద్ది రోజులకే వారు బెయిల్పై బయటకు వచ్చేశారు. దీంతో చంద్రబాబు ప్రభుత్వం సుగాలి ప్రీతికేసును నామమాత్రంగా విచారణ జరిపించిందనే ఆరోపణలు వచ్చాయి. పదో తరగతి బాలిక మృతికి న్యాయం చేయలేని గత టీడీపీసర్కార్పై ప్రజలంతా మండిపడ్డారు. 2017 నుంచి 2019 వరకు అంటే అధికారం నుంచి దిగి పోయేనాటికి ఆకుటుంబానికి బాసటగా నిలవలేకపోయింది.

పోస్టుమార్టం రిపోర్ట్ ఏం చెబుతోంది..? కాగా, సుగాలి ప్రీతి పోస్ట్మార్టం రిపోర్ట్లో మరణానికి ముందుగా ఆమెపై లైంగిక దాడి జరిగిందని, కర్నూలు ప్రభుత్వఆసుపత్రిలో ఫోరెన్సిక్ డాక్టర్ శంకర్ నిర్ధారించారు. డా.శంకర్ బాధితురాలి కులానికి సంబంధించిన వ్యక్తి కనుక అతని నివేదిక పక్షపాతంగా ఉండొచ్చని ఈ కేసును విచారించిన డీఎస్పీ విజయ్ కుమార్ అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో ముగ్గురు డాక్టర్లతో ఒకమిటీ ఏర్పాటు చేశారు. వారు ఎటువంటి పరిశీలనలు చేయకుండానే ఫోటోలు, పాత రికార్డుల ఆధారంగా ఒక అంచనాకు వచ్చారు. బాధితురాలి వెంట్రుకలు, గోళ్ల నమూనాలు వంటి డేటా సైతం సరిగా భద్రపరచ బడలేదని ఆకమిటీనే పేర్కొంది. ఈపరిస్థితిని ఆకమిటీ లైంగిక దాడి నిరూపణకు తగిన ఆధారాలు అందుబాటులో లేవు అని ముగించిందట. ఫుల్ ఫిల్ అవ్వని పవన్ ప్రామీస్. 2017లో జరిగిన సుగాలిప్రీతి కేసును ఇప్పుడు గత వైసీపీ ప్రభుత్వానికి అంట గడుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బహిరంగ సభల్లో సుగాలి ప్రీతి కేసును పలు సందరాల్లో అనేకమార్లు ప్రస్తావించారు. ప్రీతి తల్లిదండ్రులు సైతం పలుమార్లు పవన్ను కలిసి కన్నీరు పెట్టుకున్నారట. అయితే అధికారంలోకి రాగానే వారికి తప్పకుండా న్యాయం చేస్తానని పవన్ కళ్యాణ్ ప్రామీస్ సైతం చేశారు. పబ్లిక్ మీటింగ్స్లోకి ప్రీతి తల్లిదండ్రులను తీసుకువచ్చి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ న్యాయం చేస్తానని మాటిచ్చారు. కానీ, కూటమిలో నేడు పవన్ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న 14 నెలల పదవీ కాలం పూర్తి చేసుకున్నా. తమ కుమార్తెకు న్యాయం జరగలేదని సుగాలిప్రీతి తల్లి సుగాలి పార్వతిదేవి మళ్లీ ఆందోళనకు దిగారు. సీబీఐకి అప్పగించిన వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం.2019లో ప్రభుత్వం మారినా సుగాలి ప్రీతి కేసుపై ఆందోళన ఆగలేదు. పాదయాత్రలో ప్రీతి తల్లిదండ్రులకు ఇచ్చిన మాట ప్రకారం. సుగాలి ప్రీతి కేసులో అనేక అనుమానాలను వ్యక్తమవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులకు న్యాయం చేయాలని అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈకేసును సీబీఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని అమ్మాయి తల్లిదండ్రులు పేర్కొన్నారు. అదేవిధంగా 2021లో ప్రీతి తల్లిదండ్రులకు రూ. 8 లక్షల నగదుసాయంతో పాటు 5 సెంట్ల ఇంటి స్థలం, 5 ఎకరాల పొలాన్ని కూడా జగన్ ప్రభుత్వం ఇచ్చింది. ప్రీతి తండ్రి రాజు నాయక్కు ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇచ్చింది. కాలం గడిచిపోయింది. ఎన్నికలొచ్చాయి, మళ్లీ ప్రభుత్వం మారిపోయింది.చేతులెత్తేసిన సీబీఐ 2024 ఎన్నికల్లో నెగ్గి కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. చంద్రబాబు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. మెల్లగా సుగాలి ప్రీతి కేసును సీబీఐ అధికారులు పక్కకు పడేశారని సమాచారం. వనరులు కొరత కారణంగా తాము ప్రీతి కేసును దర్యాప్తు చేయలేమని హైకోర్టుకు సీబీఐ నివేదించింది. సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాల మేరకు పలు ముఖ్యమైన, సున్నిత కేసుల్లో దర్యాప్తులు కొనసాగిస్తూ ఉన్నామని కోర్టుకు తెలిపారు. కాబట్టి సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇచ్చిన ఉత్తర్వులపై ప్రీతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ను కొట్టేయాలని హైకోర్టును సీబీఐ కోరింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవక ముందే సీబీఐ చేతులెత్తేయడంతో సుగాలి ప్రీతి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ ఆందోళనకు దిగిన ప్రీతితల్లి

ప్రభుత్వంలోకి రాగానే తొలి సంతకం తన కూతురు ఫైల్ మీదే అని పవన్ కళ్యాణ్ మాటిచ్చి 14 నెలలు అయినా కేసు కొలిక్కి రాకపోవడంతో సుగాలి ప్రీతి తల్లి ఆవేదనతో మళ్లీ మీడియా ముందుకు వచ్చి కన్నీరుపెట్టుకుంది. పవన్ కళ్యాణ్ తీరుకు నిరసనగా దివ్యాంగురాలైన తాను వీల్చైర్లోనే యాత్ర మొదలు పెడతానని హెచ్చరించడంతో సుగాలి ప్రీతి కేసులో మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన కుమార్తె కేసును ఎన్నికల సమయంలో ప్రచారానికి వాడుకొని వదిలేశారని ప్రీతి తల్లి పార్వతిదేవి పవన్ కళ్యాణ్పై మండిపడగా, జనసేన ఎమ్మెల్యేలు మాత్రం మృతురాలి తల్లి మాటలను పచ్చిఅబద్ధమంటూ కొట్టి పారేస్తున్నారని అమ్మాయి తల్లిదండ్రులు ఆరోపించారు.

**వైయస్ఆర్ సీపీ ఇచ్చింది తమవల్లేనన్న ఎమ్మెల్యేలు**

సుగాలి ప్రీతి కుటుంబానికి 5 ఎకరాల పొలం, ఆర్థికసాయం, ఇంటి స్థలం, ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చింది పవన్ కళ్యాణే అని జనసేన పార్టీ ఎమ్మెల్యేలు మీడియా ముందు చెప్పడం వివాదా స్పదంగా మారింది. నాడు పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు రూ.8 లక్షల సాయం, 5 ఎకరాల పొలం, 5 సెంట్ల స్థలం, ప్రభుత్వ ఉద్యోగం వైసీపీ ప్రభుత్వం ఇవ్వగా దాన్ని కూడా వారి క్రెడిట్గా భావించడం విడ్డూరం అంటున్నారు ఏపీ ప్రజలు. 14నెలలు అయినా కేసులో ఎలాంటి పురోగతి సాధించక పోగా, గత ప్రభుత్వంలో సుగాలి ప్రీతి కుటుంబాన్ని వైఎస్ జగన్ ఆదుకుంటే. ఆమేలును కూడా తమ ఖాతాలో వేసుకోవడంపై వైయస్ఆర్ సీపీ శ్రేణులు మండిపడుతున్నారన్నది గమనార్హం.




# మహానందిలో శరన్నవరాత్రి ఉత్సవాలపై ఈవో సమావేశం

**సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీ కామేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు - ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి**




మహానంది ఆగస్టు 29 పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రం లో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సెప్టెంబర్ 22వ తేదీ నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి అక్టోబర్ 2 వరకు దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ పండితులు,అర్చకులు,అధికారులు సమా వేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణ అలంకారాలు,పూజలు మొదలగు వాటిని గత సంవత్సరం కంటే వైభవంగా నిర్వహించాలని దాతల సహకారం తీసుకోవాలన్నారు. ఉత్సవాలలో సమయపాలనతో అన్ని జరపాలని, దాతలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఈవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జున శర్మ,ఏఈఓ మధు,సూపరింటెండెంట్లు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, పాల్గొన్నారు. మహానందిలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలు ఉంటాయని వేద పండితులు చెండూరి రవిశంకర్ అవధాని తెలిపారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 22 వ తేదీన శైలపుత్రీ దుర్గ, 23న బ్రహ్మచారిని దుర్గ, 24న శ్రీ చంద్ర ఘంట దుర్గ, 25న కూష్మాండ దుర్గ, 26న స్కంద మాత దుర్గ, 27న కాత్యాయని దుర్గ, 28న కాళరాత్రి దుర్గ, 29న మహాగౌరి దుర్గ, 30న సిద్ధిధాత్రి దుర్గ, అక్టోబర్ 1న శ్రీ కామేశ్వరీ అలంకరణ,2 న విజయదశమి వేడుక, శమీ వృక్షం పూజలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

# వాజేడు మండలంలో ఆర్.ఎం.పి క్లినిక్ ల తనిఖీలు.




ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 29 ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, వాజేడు మండలంలోని ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అర్హతకు మించి వైద్యాన్ని చేయకూడదని, అధిక మోతాదులలోయాంటిబయాటిక్స్ స్టిరాయిడ్లుతో, చికిత్స చేయకూడదని, అనవసర రక్తపరీక్షలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకూడదని ఆదేశించారు. రోగులకు ఇంజక్షన్లు మరియు ఐవీ ఫ్లూయిడ్స్ లాంటివి పెట్టకూడదని ఆదేశించారు. జ్వరంతో బాధపడుతూ ప్రథమ చికిత్స కేంద్రాలకు వచ్చే రోగులకు అవసరమైన ప్రథమ చికిత్స నే చేయాలని తగ్గనిచో దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని తెలుపుతూ, జ్వరం వచ్చిన రోగుల వివరాలను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు,మరియు సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. పై సూచనల ప్రకారము చికిత్సను ప్రజలకు అందించాలని లేనియెడల వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటకజనిత నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ మధుకర్, డి. ఇ.ఓ. కిరణ్ మొదలగువారు పాల్గొన్నారు. అనంతరం ప్రగళ్ళ పల్లి గ్రామంలో కూడా ఆర్ఎంపీ క్లినిక్లను తనిఖీ లు చేశారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పెంపు




ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో వాటి కాలపరిమితిని మరో మూడు నెలలు పొడిగిస్తున్నట్లు సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు... సెప్టెంబరు 1 నుంచి నవంబరు 30 వరకూ లేదా నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ చేసే ప్రక్రియ... ఏది ముందు జరిగితే అప్పటివరకూ ఈ పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని హిమాన్షు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శింగనమలలో టీడీపీ శ్రేణుల ధర్నా

ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడి సస్పెండైన ఫీల్డ్ అసిస్టెంట్ను తిరిగి నియమించడంతో అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తంచేశాయి. శుక్రవారం బుక్కరాయసముద్రం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించాయి. బుక్కరాయసముద్రం గ్రామ పంచాయతీలో ఐదుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండేవారు. నకిలీ జాబ్ కార్డుల తయారీ, శ్రామికుల నుంచి డబ్బులు వసూలు వంటి అక్రమాలకు పాల్పడ్డారు. దీంతో అధికారులు వారిని సస్పెండ్ చేశారు. ఈ ఐదుగురిలో ఒకరైన సురేశ్ను అధికారులు ఇటీవల తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. దీనిపై టీడీపీ కార్యకర్తలు మండిపడ్డారు. సురేశ్ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ.. 'సేవ్ టీడీపీ' పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com